కర్నూలు । నంద్యాల
వార్త
30 ఆగస్టు , 2024 శుక్రవారం పేజీలు 4

## ఇండస్ట్రీయల్ పార్కుల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు..

**- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్**



**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇండస్ట్రియల్ పార్కుల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. మంగళగిరిలోని ఏపీఐఐసి కార్యాలయంలో తిరుపతి, చిత్తూరు. విజయవాడ, గుంటూరు, కర్నూలు, కడప, పుట్టపర్తి, అనంతపురం ఇండస్ట్రియల్ పార్కుల జీఎంలు, జెడ్‌ఎంలతో మంత్రి టీజీ భరత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓర్వకల్లు, కొపర్తితో పాటు ఇతర ఇండస్ట్రియల్ పార్కుల స్థలాలపై ఆరాతీశారు. ఏ పార్కులో ఎంత ల్యాండ్ ఉందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్కు స్థలాలు అక్రమణకు గురికాకుండా చూసుకోవాలన్నారు. అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని చెప్పారు. దీంతో పాటు ఏపీఐఐసి భూముల కోర్టు కేసులపై మ ంత్రి వివరాలు అడిగారు. పార్కుల వద్ద ఆర్వీ ఏర్పాటు చేసి ఎంత విస్తీర్ణం ఉందో వివరాలతో పాటు మ్యాప్ పెట్టాలని సూచించారు. ఇండస్ట్రియల్ పార్కులను అభివృద్ధి చేస్తేనే పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో పరిశ్రమలు పెట్టెందుకు పారిశ్రామిక వేత్తలు ఏపీకి వస్తున్నారన్నారు.

## సమస్యల పరిష్కారం దిశగా.. వార్డుల్లో పర్యటిస్తా..

**- ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారది**

**ఆదోని, ఆగస్టు 29, ప్రభాతవార్త**

సమస్యల పరిష్కారం దిశగా వార్డులలో పర్యటిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. గురువారం పట్టణంలోని పర్వతాపురంలోని వార్డులో అధికారులతో కలిసి పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్వతాపురంలో సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తామని అన్నారు. ప్రభుత్వం నుండి ప్రజలకు వచ్చేటువంటి లబ్ధి, మహిళలకు ప్రభుత్వం చేస్తున్నటువంటి ఆర్థిక సహకారాలు వంటి విషయాలను ప్రజలకు తెలిపారు. వార్డులో ఏ సమస్య ఉన్నా నేరుగా తన దగ్గరకు వచ్చి తెలపాలన్నారు. మీరు రాకున్నా నేనే ప్రతి 3నెలలకు ఒకసారి వచ్చి సమస్యలు తెలుసుకుంటానన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామన్నారు. ప్రభుత్వ పథకాలు అందించే విషయంలో ఆ పార్టీ ఈ పార్టీ అని చూడమన్నారు. ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులకు తెలియజేసి ఆ పనులను చేయాలని అధికారులను ఆదేశించారు. ముందుగా వార్డు పెద్దలు, ప్రజలు, మహిళలు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అనుపమ, టిపిఒ, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# కన్నీటి బతుకేనా..!

- తెగులు సోకి చేతికి రాని టమోట పంట
- మట్టిలో కలిసి పోయిన లక్షన్నర రూపాయల పెట్టుబడి
- టమోట పంటను దున్నేసిన అన్నదాత
- సలహాలు ఇవ్వలేని దుస్థితిలో వ్యవసాయాధికారులు
- దిక్కుతోచని స్దితిలో రైతులు.. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు



మూడు వేళ్ళతో నోటిలోకి ముద్ద పోవాలంటే పంటలు పండించే కర్షకులు కష్టపడాల్సిందే. ప్రజలకు అన్నదాతగా నిలిచిన అన్నదాతలకు మాత్రం ముద్ద దొరకడం గగనంగా మారింది. ఏ పంట వేసిన నష్టమే వస్తుంటే వ్యవసాయం ఏ విధంగా కొనసాగించాలో తెలియని దుస్థితిలో రైతన్న తలలు పట్టుకుని దిక్కులు చూస్తూ ఇదేమి కష్టం స్వామి అంటూ కన్నీరు పెట్టుకుంటున్నారు. భూమిని నమ్ముకుని చేస్తున్న వ్యవసాయం వల్ల తమకు కన్నీటి బతుకేనా అని మనస్థాపం చెందుతున్నారు. పంటల సాగుకు పెట్టుబడులు పెరిగినంత వేగంగా గిట్టుబాటు ధర రావడం లేదన్నది జగమెరిగిన సత్యం. విత్తు నాటి నుండి పంట చేతికి వచ్చే వరకు దినదినగండం నూరేళ్ల ఆయుషు అన్నరీతిలో రైతన్న పరిస్థితి మారింది. ఒక్కసారి సిరులు కురిపించే పంటలు మరోసారి అన్నదాతలను పాతాళానికి తోక్కేస్తున్నాయి. భూమిని నమ్ముకుని సాగు చేసిన టమోట పంటకు వచ్చిన తెగులు, వైరస్, మచ్చల వల్ల చేతికి పంటరాని స్థితిలో పోలంలోని టమోట పంటను దున్నేసిన నష్టపోయిన రైతు ఆవేధనపై ప్రభాతవార్త కథనం.



**ప్యాపిలి ఆగస్టు29(ప్రభాతవార్త):** ప్యాపిలి మండలంలో ఈ ఏడాది మూడు వేల ఎకరాలలో టమోటను రైతులు సాగు చేశారు. మండల పరిధిలోని గుడిపాడు, నల్లమే కలపల్లె, జక్కసానికుంట్ల, పిఆర్. పల్లి, చంద్రపల్లె, మాన్‌దోడ్డి, పోతుదోడ్డి, ప్యాపిలి, వెంగళాంపల్లె, ఎన్.రంగా పురం, హుసేనాపురం గ్రామాలలో రైతులు సాగు చేసిన టమోటకు బూడిద తెగులు, వైరస్ రావడంతో పూర్తిగా పంటను నష్టపోయారు. టమోట పంట వేసి లక్షలాది రూపాయలను నష్టపోయామని అన్నదాతలు ఆవేధన వ్యక్తం చేశారు. గత సంవత్సరం మండలంలోని నాలుగు వేల ఎకరాలలో టమోటను సాగుచేసిన రైతులు ఈ సంవత్సరం మూడు వేల ఎకరాలలో సాగు చేశారు. మండల పరిధిలోని రాంపురం గ్రామానికి చెందిన వెంకటనారాయణ అనే రైతు నాలుగు ఎకరాలలో టమోటను సాగు చేశారు. ఈసారి టమోటకు వైరస్, మచ్చలు, బూడిద తెగులు వచ్చి కాయలపై మచ్చలు రావడంతో పంట రాక నష్టపోయారు. మార్కెట్‌కు తీసుకుని వెళ్లిన వ్యాపారులు ఎవ్వరు కొనుగోలు చేయడానికి ముందుకు రాకపోవడం దిక్కుతోచని పరిస్థితిలో చేసేదేమి లేక పోలంలోని టమోట పంటను పూర్తిగా దున్నేశారు. టమోట పంటకు తెగులు, వైరస్ రావడం వల్ల పెట్టుబడి పెట్టిన లక్షన్నర రూపాయలను నష్టపోయామని వాపోయారు. పంటలకు వచ్చే తెగుళ్లకు, వైరస్‌ల నివారణకు సలహాలు ఇవ్వాల్సిన వ్యవసాయాధికారుల జాడ కనిపించడం లేదనే వాదనలు ఉన్నాయి. రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం రైతులకు పంట సహాయం కింద ఇరవై వేల రూపాయలను ఇస్తామని ప్రకటించినప్పటికి ఇంతవరకు ఇవ్వలేదని, రైతులకు పంట సహాయం ఇస్తారో లేదా అనే అనుమానాలను అన్నదాతలు వ్యక్తం చేస్తున్నారు. పోలాన్ని నమ్ముకున్న రైతన్న కంట కన్నీరు తప్ప వచ్చిందేమి లేదని ఆవేధన వ్యక్తం చేశారు. మండలంలోని గ్రామాలలో టమోటను సాగు చేసి ఆర్థికంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజలు కోరారు.



## ఉమామహేశ్వరా.. ఆలయంలోకి.. కృష్ణా జలాలు

**కొత్తపల్లి, ఆగష్టు 29, ప్రభాతవార్త:** ఎగువ ప్రాంతం నుంచి శ్రీశైలం జలాశయానికి వరదనీరు పోటెత్తడంతో గురువారం ఎగువన ఉమామహేశ్వరాలయంలోకి కృష్ణజలాలు చేరాయి. గురువారం 885 అడుగులకు చేరడంతో ఎగువ ఉన్న ఉమామహేశ్వరాలయంలోకి నీరు చేరాయి. నది తీర హద్దుల వరకు నీరు చేరింది. హద్దులు దాటితే పొలాల్లోకి నీరు చేరుతాయని నదితీర గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.






## మంత్రాలయం మండలంలో.. కాల్‌మనీ ఆగడాలు.!

- అమాయకులను ఆసరాగా చేసుకుంటున్న వడ్డీ వ్యాపారులు
- రెండు సం.లకు రూ.4 లక్షలకు రూ.11 లక్షలు వడ్డీ చెల్లింపు
- 8 నెలలక్రితం ఈమొత్తం చెల్లించిన బాధితుడు
- ఇప్పుడు మొత్తం రూ.14 లక్షలు చెల్లించాలంటూ వ్యాపారి వేధింపులు
- బాధితులపై దాడిచేసి బలవంతంగా నోట్ రాసుకున్న వైనం
- అచ్చెన్నాయుడిని ఆశ్రయించిన బాధితులు
- కాల్‌మనీ చేసే వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్‌పిమంత్రి ఆదేశం
- నిందితులను రెండు రోజులు స్టేషన్‌లో ఉంచి పంపిన పోలీసులు
- తమకు చావే శరణ్యమంటున్న బాధితుడు

**మంత్రాలయం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలో కాల్ మనీ వ్యవహారం రోజురోజుకు మితిమీరుతోంది. అసలు కంటే వడ్డీ డబ్బులు చెల్లించలేక బాధితులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ప్రామిసరీ నోట్‌లో మాత్రం రూ.3 వడ్డీ రాస్తారు. అయితే వడ్డీ వ్యాపారస్తులు వసూలు చేసేదిమాత్రం నూటికి రూ.20 నుండి రూ.30 అక్రమంగా వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటు న్నారు. సకాలంలో డబ్బులు చెల్లించకపోతే వారిని బెదిరించి, భయపెట్టి, దాడులకు పాల్పడి బాధితుల వద్దనుండి ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారు. అమాయక ప్రజల అవసరాలను వడ్డీ వా ్యపారస్తులు ఫుల్‌గాక్యాష్ చేసు కుంటున్నారు. తద్వారా రూ.కోట్లకు పడగలెత్తుతున్నారు. ఈ అక్రమ వడ్డీల డబ్బుతో రూ.కోట్ల విలువైన చర, స్థిరాస్తులను సంపాదిస్తున్నారు. ఇటువంటి సంఘటనే మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల మేరకు మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓవడ్డీ వా ్యపారి వద్దనుండి మరో గ్రామానికి చెందిన ఓ బాధితుడు రెండు సం.లక్రితం రూ.4 లక్షలు తమ అవసరాల నిమిత్తం అప్పు తీసుకున్నాడు. ప్రామిసరి నోట్‌లో మాత్రం వడ్డీ రూ.3 రాశారు. అయితే ఈ రూ.4 లక్షలకు ఎనిమిది నెలలక్రితం వడ్డీకింద సుమారు రూ.11 లక్షలు బాధితుడు చెల్లించాడు. అయితే ఇప్పుడు మాత్రం వడ్డీ వ్యాపారి మొత్తం రూ.4 లక్షలు అసలుతో పాటు వడ్డీకింద మొత్తం రూ.11 లక్షలు చెల్లించాలంటూ ఒత్తిడిచేస్తున్నట్లు సమాచారం. గతంలో వడ్డీ చెల్లించిన సమయంలో బాధితుడిని బెదిరించి, దాడిచేసి బలవంతంగా నోట్ రాసుకున్నట్లు తెలిసింది. అసలే పేదరికం, అవసరానికి అప్పు తీసుకున్నందుకు ఇంతపెద్ద మొత్తంలో వడ్డీడబ్బులు ఎలా చెల్లించాలంటూ బాధితుడు ఆవేదన చెందుతున్నాడు. చేసేదేమీ లేకబాధితుడు రెండు వారాలక్రితం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడిని అమరావతిలో కలిసి తనగోడును వెల్లబోసుకున్నట్లు తెలిసింది. ఈ వడ్డీ వ్యాపారి ఆగడాల నుండి తనను రక్షించాలంటూ అచ్చెన్నాయుడిని వేడుకున్నట్లు సమాచారం. మంత్రి వెంటనే కాల్‌మనీ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్‌పికి ఆదేశించినట్లు తెలిసింది. ఈ బాధను తట్టుకోలేక బాధితుడు తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. మంత్రి ఆదేశాల మేరకు మాధవరం పోలీసులు వడ్డీ వ్యాపారిని రెండు రోజులపాటు పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. అనంతరం వారి ఇంటికి పంపించేశారు. కావున అధికారులు దయవుంచి ఈ వడ్డీ వా ్యపారస్తుని నుండి మమ్మును కాపాడాలని లేకపోతే తమకు చావే శరణ్యమని బాధితుడు కోరుతున్నాడు. ఈవిష యంపై మంత్రాలయం సిఐ పుల్లెం రామాంజులును ప్రభాతవార్త వివరణ కోరగా బాధితుడి వద్దనుండి వడ్డీ వ్యాపారస్తుడు అధికమొత్తంలో వడ్డీ వసూలు చేసినట్లు తమదృష్టికి వచ్చిందన్నారు. బాధితుడి వద్దనున్న ఆధారాలను పరిశీలించి న్యాయం చేస్తామని సిఐ సెలవిచ్చారు.

## శ్రీశైల మల్లన్న క్షేత్రంలో వైభవంగా స్వర్ణరథోత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు 29, ప్రభాతవార్త**

శ్రీశైల మహాపుణ్యక్షేత్రంలో ఆరు ద్రా నక్షత్రాన్ని పురస్కరించుకోని గురువారంనాడు శ్రీస్వామిఅమ్మవార్లకు స్వర్ణరథోత్సవం వైభవంగా నిర్వహించడం జరిగింది. శ్రీశైల జగద్గురు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ చెన్నసిద్ధరామ పండితారాధ్య శివాచార్య మహాస్వామివారు ఈ స్వర్ణరథోత్సవానికి పాల్గొన్నారు. శ్రీ శస్త్రిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు, నెల్లూరు వారు ఈస్వర్ణరథాన్ని దేవస్థానానికి విరాళంగా సమర్పించారు. ఈనాటి రథోత్సవానికి కూడా దాత వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, శాసన సభ్యులు, కొవ్వూరు నెల్లూరు జిల్లా వారు ఉత్సవంలో పాల్గొన్నారు. కాగా ఆరు ద్రా నక్షత్రాన్ని పురస్కరించుకోని వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. స్వర్ణరథోత్సవంలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణానికాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామి అమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. అనంతరం ఉదయం గం.7.30లకు ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది. ఆలయ మహాద్వారం ముందుభాగం నుంచి ఆలయ నాలుగు మాడవీధుల గుండా ఈ రథోత్సవానికి జరిపించడం జరిగింది. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో కోలాటం, చెక్కభజన మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. ఈ స్వర్ణరథోత్సవంలో దేవస్థానం కార్యనిర్వాహణాదికారి డి.పెద్దిరాజు దంపతులు, అర్చకస్వాములు, వేదపండితులు, పలు విభాగాల అధికారులు, పర్యవేక్షకులు, తదితర సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు. ఈక్రమంలోనే నాలుగు మాడవీదులల్లో కూడా అధిక సంఖ్యాలో భక్తులు రథోత్సవాన్ని తిలకించారు.



## శ్రీశైలం రిజర్వయర్ 10 రెడియల్ క్రస్ట్‌గేట్లతో కొనసాగుతున్న నీటివిడుదల



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు29, ప్రభాతావార్త**

శ్రీశైల మల్లన్న శీగన గంగమ్మ ఉప్పొంగుతుంది. జలసవ్వడులతో కృష్ణమ్మ నాట్యం చేస్తు సందడి చేస్తుంది. పొంగిపోర్లుతున్న గంగమ్మను ఆ దేవదేవుని పార్వతీ పర్వమేశ్వరునికి మనసార ప్రణమిల్లుతుంది. జలదారలను కలుపుకుంటూ మల్లన్న చెంతకు వరద తరుముకు వస్తుంది. ఉప్పొంగుతున్న గంగమ్మ సుందర దృష్యం, మరోప్రక్క మల్లన్న దర్శనంకు భక్తులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. జలాశయం రహదారులన్ని వాహనాల రద్దీతో నిండుకుంటున్నాయి. పరుగులిడుతున్న కృష్ణమ్మ నాగార్జునుని చెంతకు తరలిపోతుంది. ఎగువన ఉన్నా జలాశయాలు ఇప్పటికే నిండుకుండలను తలిపిస్తూ యాత్రికులను సందడి చేస్తున్నాయి. శ్రీశైలం రిజర్వయర్‌కు వరద నీటి ఉధృతి మరింత పెరగడంతో జలశయం 10 రెడియల్ క్రస్ట్‌గేట్ల గుండా 2,79,830 క్యూసెక్కుల నీటిని దిగువ సాగర్‌కు విడుదల చేయడం జరుగుతుంది. ఒకొక్క క్రస్ట్‌గేటును 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి నీటిని విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా కుడిగట్టు జలవిధ్యుత్ కే ంద్రం నుండి విధ్యుత్ ఉత్పత్తి అనంతరం 30,523 క్యూసెక్కుల నీరు, ఎడమగట్టు జలవిధ్యుత్ కేంద్రం నుండి 37,882 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది. వచ్చిచేరుతన్న వరద నీటిని ఇంజనీర్లు అంచనవేస్తున్నారు. జూరాల నుండి సాగివచ్చిన గంగమ్మ డ్యాంలో తొనికిసులాడుతుంది. ఎగువన ఉన్నా జూరాల స్పిల్‌వే ద్వారా 2,66,097 క్యూసెక్కుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి గుండా 20,337క్యూసెక్కుల నీరు, మొత్తం 2,86,434 క్యూసెక్కుల నీరు శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతుంది. ఈక్రమంలొనే శ్రీశైలం రిజర్వయర్ నీటిమట్టం గురువారం 6గంటల సమయానికి 884.80 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 214.3637 టియంసిలుగా నమొదు అయింది.



## వైసిపిలోకి మార లేదని నాడు మాభూములు కబ్జా

**: వ్యవసాయ పొలంలో మామిడి మొక్కలు పికేశారు : రాత్రికి రాత్రే అటోనగరు బోర్డులు**

**నంద్యాల, ఆగస్టు 29, ప్రభాతవార్తప్రతినిధి**

వైసిపి ప్రభుత్వంలో వారి పార్టిలో చేరలేదని మాజీ మంత్రి బుగ్గన అయన అనుచరుల కక్ష కట్టి మామిడి మొక్కలు పికేసి రాత్రలి రాత్రే అటోనగరుఅంటు బోర్డు ఏర్పాటు చేశారని నంద్యాల జిల్లా డోన్ నియోజక వర్గంలోని బేతంచెర్ల చెందిన మేకల నాగరాజు రాష్ట్ర న్యాయశాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ రాష్ట్ర తెలుగు దేశం పార్టి కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్సులతో పిర్యాదు చేశారు. తెలుగు దేశం ప్రభుత్వం అదాకారము చేపట్టిన పిదప ప్రతి రోజులు రాష్ట్ర పార్టి కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్సుపు చూసుకోవాలని అదేవారు జారీ చేయడము గురువారము న్యాయ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ గ్రీవెన్సు నిర్వహించారు. ఇందులో గత ప్రభుత్వం హయాంలో వైసిపి నాయకులు వెదించిన తీరును మంత్రి దృష్టికి తెచ్చారు. అందులో బాగంగా నంద్యాల జిల్లా డోన్ నియోజ వర్గం బేతంచ్లె గ్రామంలంనాటి రాష్ట్ర అర్థిక మంబత్రి అయన అనుచరులు చేసిన దౌర్జన్యాలను గ్రీవెన్సులు పిర్యాదు చేశారు అందులో బాగంగాబేతంచెరల నాగరాజు మాట్లాడుతూ తాను 1995 నుండి తెలుగుదేశం పార్టిలో కొనసాగుతున్నాని చెప్పారు అయితే గత వైసిపి ప్రభుత్వంలో మంత్రి బుగ్గన, అయన అనుచరలు తమ పార్టిలోచేరాలని ఒత్తిడి తెచ్చారు. సరేమిరా ఒప్పుక పోవడముతో దౌర్జన్యంగా తనకు సంబందంఇచి 4.26 సెంట్లఓ ఉన్న మామిడిచెట్లను పీకివేసి అక్కడ రాత్రి రాత్రే అటోనగరు అంటు పెద్ద పెద్ద బోర్డులు ఏర్పాటు చేశారు తన న్యాయం చేయాలని కోరారు. భూమి లాగుకుని నేటికి పరిహారమె చెల్లించ లేదని ప్రశ్నించినందుకు పోలీసు స్టేషన్ తీసుకుని వెల్లి జైలుకు పంపిస్తామని బెదిరించారని నాగారా. ఉ వాపోయారు. వెంటనే అక్కడి అధికారులకు మంత్రిపోన్ చేసి సమస్యను పరిస్కరించాలని అదేశించారు. తమ స్థలములో అక్రమంగా ఫెన్సింగ్ రాల్లు వేస్తుండటంపై ప్రశ్నించినందుకు ఒక మహిళనిన కూడా చూడకుండా తనను దారుణంగా కొట్టారని డొక్కలో పొడిస్తూ పైటలాగేసి పిడిగుదుద్లఉ గుద్దారిన కర్రలతో కొట్టారని అడ్డుకోబోయిన తమ భర్తను చంపడానాకి చూశారని వారి నుండి తప్పించుకుని 100 పోన్ చేసి పిర్యాదు చేవామని ఎనటీఆర్ జిల్లా ఏ కొండూరు మండలం చీమలపాడు పెద్ద తాండ గ్రామానికి చెందిన జరబలం కొండా భార్య జానకి గ్రీవెన్సులో పిర్యాదు చేశారు. తమ భూమికి పట్టారు పాస్ పుకాలు ఇవ్వాలని 5సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యాలయంల చుటుట తిరుగుతున్నాని పట్టించుకోలుదని పిత్రార్జితంగ వచ్చిన భూమిని సర్వే చేసి పట్టా ఇవ్వమని అడిగే మండల సర్వేయరు శ్రీనివాసులు నాయక్ లంచము డిమాండు చేవాడని అన్నమయ్య జిల్లా వాయుల్పాడు మండలం తాటిగుంటి పల్లికి చెందిన కృష్ణయ్యచ గ్రీవెన్సులో పిర్యాదు చేశారు. గత ప్రభుత ్వం తీసుకున్న అసంబద్ధమైన నిర్ణయాలతో తాము తీవ్రంగా నష్టపోయామని ఎపి సమగ్ర శిక్షా కాంట్రాక్టర్లు ఔట సోర్సింగ్ ఉద్యోగులు వైసిపిపై మండిపడ్డారు సమ్మె సందర్భముగా కొంత మందికి మాత్రమే వేతనాలు పెంచి మిగిలిన వారిని పట్టించుకోలేదన్నారు. జిల్లి మండల స్థాయి విద్యావాఖ కార్యాలయాల్లో పని చేస్తున్న డేటాఎంట్రీ అపరేటర్లు మిస్ కోర్డినేటర్స్ మండల లేవల్ అకౌంటు కస్టర్ రీసోర్సు మొబైల్ టీచర్లుకు వేతనాలు పెంచ, లేదవన్నారు. నిత్యవసర దృష్టా జీతాలు పెంచాలని కోరారు. 62ఏళ్లకు పెంచి రిటైర్ అవతునత్న ఉద్యోగుల కు వన్ టైం రిటైండు అలవెన్సు కింద రూ 10లక్షలు ఇవ్వాలని నేతకలు వినతి పత్రాము ఇచ్చారు. టిడిపి ప్రభుత్వంలో ఇల్లు మంజూరు చేస్తే దానికి రూ 25000కట్టామని తరువాత వచ్చిన వైసిపి ప్రభుత్వం తమకు అ ఇంటిని నేటికి ఇవ ్వలేదని దివ్యాంగుడని తనకు పించను మంజూరు చేయాలిన విజయవాడ బుడమేరుకు చెందిన మల్లు శ్రీరాములు గ్రీవెన్సును కోరారు. నంద్యాల జిల్లా రుద్రవరము మండలం యలావత్తుల గ్రామానికి చెందిన చాకలి రజనీకాంత్ పిర్యాదు చేస్తు తన ఇంటిని తగిలేలా కరెంటు వెయర్లు వెల్లుతున్నాయని దాని వల్న వర్షం పడినప్పుడు ఇంటికి కరుంటు పాస అవుతుందని కరెంటు షాక్ కొట్టి తన పిల్లలకు చేతులు కాలాయని తన ఇంటిపై నుండి వెళ్లుతున్న వైర్లను పక్కకు మార్యాలని గ్రీవెన్సును వేడకున్నారు. అలాగే గ్రామానికి అళ్లగడ్డనుండి నంద్యాలలకు వయా గాజులపల్లె మీదుగా మద్యహ్నానమయంలో బస్సు లేకపోవమడుతో విద్యార్థులు మహిళలు ఇబ్బందులు పడుతన్నారని బస్సు సౌకర్యము కల్పించాలని కోగిరు.

## మైనార్టిలకు న్యాయం చేసిని పార్టీ టిడిపి

**ఎమ్మిగనూరు.ఆగస్ట్29 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో మైనార్టీలకు న్యాయం చేసిన పార్టీ ఉంది అంటే ఒక్క టిడిపి పార్టీ అని మైనార్టీ అధ్యక్షుడు ఉసేన్‌సాబ్,కార్యదర్శి తురెగల్ నజీర్‌లు అన్నారు. శాసనసభ్యులు బివి జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు గురువారం విలేకర్ల సమావేశంలో మైనార్టి నాయకులు పార్టి కార్యలయంలో మాట్లాడుతూ ఎన్‌డిఎ ప్రభుత్వం మొన్న జరిగిన పార్లమెంట్ సమావేశాలాలో వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది సదురు విషయంలో ఆల్ ఇండియా పర్సనల్‌లా బోర్డు నాయకులు ఉలేమాలు,హాఫీజ్‌లు అందరు కలిసి ఎపి రాష్ట్ర మైనార్టీ శాఖా మంత్రి ఎన్‌ఎమ్‌డి ఫారుక్ గారి దృష్టికి తీసుకొని వెళ్లిడంతో సిఎం వాటిపై సదరు బిల్లు గురించి చర్చించడం జరిగిదన్నారు. వెంటనే పార్టమెంట్ కమిటికి పంపించడమ హర్శించదగ్గ విషయమన్నారు. ఇలాంటి కులాలకు అతితంగా అభివృద్ధి చెందే పార్టీ టిడిపికి మాత్రమే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో మైనారిటి నాయకులు షాబిర్, జహింగర్, దాదా తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా అంతర్జతీయ స్పోర్ట్స్‌డే వేడుకులు

**ఎమ్మిగనూరు.ఆగస్ట్29 ప్రభాతవార్త:**

ఎమ్మిగనూరు పట్టణంలోని రావుస్ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ క్రీడల దీనోత్స వేడుకులు గురువారం నీర్వహించుకోన్నారు. ముందుగా క్రీడల మాత్రికుడు ద్యాన్‌చాంద్ చిత్రపట్టాలకు పూలా మాలా వేసి నివాళి అర్పించారు. ఈసందర్బంగ అద్యాపకులు మాట్లాడుతూ చదువులతో పాటు క్రీడాలు ఎంతో అవసరంని ప్రతిఒక్కరు వారి ప్రతిభకు తగ్గటుగా క్రీడాలో రాణిస్తుంటారని ముఖ్యంగా ఓటిమితో కృగిపోకుండా నిరతరం గెలుపోోరకు పోరాటాం చేయాలని అప్పడు గెలుపు నిదగ్గరకు చేరుతుందన్నారు. క్రీడాలతో దేశ భవిష్యతు కూడా విద్యర్థుల చేతిలో ఉంటుదన్నారు.ఈకార్యక్రమంలో ప్రధానాపాద్యయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

## ఘనంగా తెలుగుబాషా దినోత్సవం

**కర్నూలు విద్య, ఆగష్టు 29, ప్రభాతవార్తః** క్లస్టర్ యూనివరి ్సటి సిల్వర్ జూబ్లి ప్రభుత్వ కళాశాల, మరియు అభ్యుదయ రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు బాషా దినోత ్సవం చాల ఘనంగా నిర్వహించబడింది. ఈకార్యక్రమానికి సభాధ్యక్షులుగా కళాశాల అధ్యక్షులు డా.వివి సుబ్రమణ్యకుమార్ విద్యార్థులను ఉద్దేశించి తెలుగు బాష యొక్క ప్రాధాన్యతను తెలిపారు. కళాశాల ఉపాధ్యక్షులు డా.బిఆర్ ప్రసాద్‌రెడ్డి తెలుగు బాష చరిత్రను వివరించారు. ముఖ్యఅతిథిగా క్లస్టర్ యూనివర్శిటి ఉప కులపతి ఆచార్య డివిఆర్ సాయిగోపాల్ విచ్చేసి తెలుగుబాష పరిరక్షణ చర్యల గురించి చాల చక్కగా విద్యార్థులకు తెలిపారు. విశిష్ట అతిథిగా క్లస్టర్ విశ్వవిద్యాలయ రిజిష్టర్ డా.కె వెంకటేశ్వర్లు తెలుగు బాష పరిరక్షణకు ప్రభుత్వం చేపట్టాల్సి న చర్యల గురించి తెలిపారు. తెలుగుశాఖ అధ్యక్షులు డా.ఎం ఫామిదా బేగం మాట్లాడుతూ తెలుగుబాషా పదజాలం మరుగునపడిపోతుందని తెలిపారు. అభ్యుదయ రచయిత సంఘం గౌరవాధ్యక్షులు హరికిషన్ బాష విశిష్టితను తెలిపారు. అరసం అధ్యక్షురాలు రాణి లీలావతి బాష గొప్పతనాన్ని గురించి తెలిపారు. తెలుగు అధ్యాపకుడు డా.మల్లయ్య తెలుగుబాషకు కృషిచేసిన వారి గురించి తెలిపారు. తెలుగుబాషా దినోత ్సవం సందర్భంగా క్లస్టర్ యూనివర్శిటిలోని మూడు కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ పోటీలు, పాటల పోటీలు కవితల పోటీలు, ఏకపాత్రాభినయం, పోస్టర్ ప్రదర్శన వంటి పోటీలు నిర్వహించి అతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అభ్యుదయ రచయితల సంఘం సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 31న ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**మద్దికెర,ఆగస్టు 29,ప్రభాతవార్త**

సెప్టెంబరు 1వ తేదీన ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే ఆగస్టు 31న ఉదయం 6గంటల ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణీకి ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. 31న ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ తీసుకోని వారికి సెప్టెంబరు 2వ తేదీన పింఛన్ అందిస్తామని ఎంపిడిఓ నరసింహమూర్తి తెలిపారు. కావున వృద్దులు,వికలాంగులు, వితంతువులు,కుల వృత్తుల పెన్షన్ దారులు గమనించాలన్నారు.

## వికసిత్ భారత్ 2047పై ప్రణాళికలు రూపొందించండి..

**కోసిగి, ఆగస్టు 29, ప్రభాతవార్త :** వికసిత్ భారత్‌లో భాగంగా వికసిత్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి వచ్చే ఐదు సంవత్సరాలకు ప్రణాళికలు రూపొందించాలని కోసిగినోడల్ ఆఫీసర్, జిల్లా డీఈవో శ్యాముల్ అన్నారు.. గురువారం స్థానిక మండల సమావేశ భవనంలో మండల వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి ప్రణాళికలపై చర్చించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి శ్యాముల్ మాట్లాడుతూ ప్రతి శాఖకు సంబందించి మండలంలోని అన్ని గ్రామాల్లో కావాల్సిన అభివృద్ధిపై ప్రణాళికలను రూపొందించి వాటి పురోగతికి సహకరించాలన్నారు..ముఖ్యంగా 2029 నాటికల్లా అభి వృద్ధి జరిగేలా చూడాలన్నారు..ఇందుకు సంబందించివిద్య, వైద్య, వ్యవసాయ, ఇతర శాఖ అధికారులతో క్షుణ్ణంగా చర్చించారు..ఆయా గ్రామాల పరిధికి సంబంధించిన నివేధికలనుఈ నెల చివరి నాటికి సిద్ధం చేసి ఏఎస్ఓ హేమంత్ కుమార్‌కు అందించాలని సూచించారు..ఈ సమావేశంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎంఈవోలు మొయినుద్దిన్, శోభారాణి, వ్యవసాయాధికారి రాజు, ఈవోపిఆర్డీ రషీద్ హరూన్, వైద్యాధికారులు,కార్యదర్శులు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## పగిడ్యాల ఎస్సీబాలుర సంక్షేమ వసతిగృహం తనిఖీచేసిన మండల స్థాయి అధికారులు

**పగిడ్యాల, ఆగస్టు 29,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు మండల కేంద్రమైన పగిడ్యాలలోని ఎస్సీ బాలుర సంక్షేమవసతి గృహాన్ని గురువారం మండల అభివృద్ధి అధికారి బివి.రమణ, మండల విస్తరణాధికారి నాగే ంద్రయ్య, మండల విద్యాశాఖాధికారి -2, మురళీమోహన్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ రవికుమార్ తనఖీ చేశారు. వసతిగృహంలో విద్యార్థులకు కేటాయించిన గదులను, ముఖ్యంగా వంటగది, శుద్దజలం సరఫరాచేసే గదిని, బాతురూములు,వసతిగృహం పరిసర ప్రదేశాలను , భవనం పైకప్పుఎక్కి గదులు ఏమైనా వర్షానికి పొటుకు పెడుతున్నాయాలేదా అనీ నిశితంగా పరిశీలించారు. గదులకు సంబంధించిన కిటికీలలో నుంచి దోమలు వస్తున్నాయా లేదా అనీ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం గదులు వర్షానికి పెటుక పెడుతున్నాయనీ, వసతిగృహం చుట్టూ పంటపొలాలు, ఏపుగా పెరిగిన కంపచెట్లు ఉన్నందున కిటికీలలో నుంచి దోమలు వస్తున్నాయి దోమకాటుకు గురికాకుండా మెస్ ప్రతి కిటికీకీ ఏర్పాట చేయాలనీ, ఫిల్టర్ వాటర్ సరఫరా నిలిచిపోయింది. ఫిల్టర్ వాటర్ ప్లాంట్ పనిచేయడంలేదనీ మరమ్మతులుచేయించాలనీ విద్యార్థులు అధికారుల దృష్టికి తెచ్చారు. వంటగదిని అపరిశుభ్రంగా వుందనీ, కావున శుభ్రంగా వుంచుకోవాలనీ, రుచికరమైన ఆహారం విద్యార్థులకు అందించాలనీ సిబ్బందికి అధికారులు చూసించారు. ఎస్సీ బాలుర సంక్షేమవసతి గృహంలో నెలకొన్న సమస్యలకుసంబంధించి నివేదికను తయారు చేసి మండల ప్రత్యేక అధికారి పరమేశ్వరికి అందజేస్తామనీ, అమె జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తారనీ, మండల అభివృద్ధి అధికారి బివి.రమణ తెలపారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి -2, యర్రం. మురళీమోహన్‌రెడ్డి ,మండల విస్తరణాధికారి నాగేంద్రయ్య, డిప్యూటీ తహశీల్దార్ రవికుమార్, ఆర్‌డబ్ల్యూ జెఇ రవికుమార్, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు బాషా దినోత్సవం

**గోనెగండ్ల ఆగస్టు 29 ప్రభాతవార్త**

తెలుగు బాషాకు గిడుగురామ మూర్తి చేసిన సేవలు చిరకాలంగా గుర్తుంటాయిని తెలుగు వాడుక బాషా ఉద్యమకారుడని సీఐ గంగాధర్,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ షహానా పర్విన్,పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ గౌస్ అన్నారు.గురువారం మండల పరిధిలోని గాజులదిన్నె ప్రాజెక్టు సమీపంలో ఉన్న మోడల్ స్కూల్ నందు గిడుగురామమూర్తి 161వ జయంతి సందర భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఆయన జయంతిని తెలుగు బాషా దినోత్సవంగా ప్రభుత ్వం ప్రకటించిందని వారు తెలిపారు.అందుకు గాను ఆయన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర భంగా వారు మాట్లాడుతూ తెలుగు బాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి అని గ్రాంధికంకు దగ్గరగా ఉన్న తెలుగు బాషాను వ్యవహారిక బాషాగా మర్చిన ఘనత గిడుగుదే నని అన్నారు.ఈయన బహుబాషావేత్త,సంఘసంస్కర్త,పత్రికా సంపాధకుడని ఆయన తెలిపారు.ఈయన తెలుగు బాషాకు చేసిన సేవలను గుర్తు చేశారు. అలాగే హకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు కూడా జరిపారు,ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు.ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నల్లమల పద్మావతి,దోమల విమల,గానుగ భాషా,సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వీరశైవలింగాయత్ లను ఓబీసీ జాబితాలో చేర్చాలి

**గోనెగండ్ల ఆగస్టు 29 ప్రభాతవార్త**

వీరశైవలింగాయత్ లను కేంద్రపభుత్వం ఓబీసీ జాబితాలో చేర్చాలని అందుకోసం నిరంతరం పోరాటం చేస్తామని వీరశైవలింగాయత్ సంఘం వేదిక జాతీయ కమిటీ సలహాదారుడు జీ.జీ మనోహర్ అన్నారు.గురువారం గోనెగండ్లలో ఆయన సంఘం ఆధ్వర్యంలో పర్యటించారు.గోనెగండ్ల మండల సంఘం నాయకులు మనోహర్‌ను శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర భంగా ఆయన మాట్లాడుతూ వీరశైవులు 100 జనాభా ఉన్న గ్రామాలలో వారికి ప్రత్యేక స్మశాన వాటికను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.పేద విద్యార్థులకు పేదకుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.బాద్రపద మాసం మొదటి మంగళవారం వీరభద్రస్వామి జయంతి వేడుకలు జరపాలని సంఘం నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వీరశైవలింగాయత్ సంఘం రాష్ట్ర కన్వీనర్ అమరేష్‌ప్ప,టౌన్ ప్రెసిడెంట్ బాబు,వీరశైవమఠం పీఠాధిపతి శివయ్యస్వామి,చిన్నరాముడు, ఎర్రిస్వామి,వేముగోడు వీరన్న,రాకేష్,వీరేష్,శిల్పి శ్రీనివాసులు,సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

**గోనెగండ్ల ఆగస్టు 29 ప్రభాతవార్త**

గోనెగండ్ల మండల పరిధిలోని చిన్నమరివీడు గ్రామానికి చెందిన బోయ కృష్ణ అనే వ్యక్తి అక్రమంగా కర్ణాటక మద్యంను అమ్ముతుండగా పట్టుకొని అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ గంగాధర్ తెలిపారు.గురువారం చిన్నమరివీడు గ్రామ శజవార్లలో పోలీసులు గస్తీ తిరుగుతుండగా కృష్ణ అనే వ్యక్తి 30ఒరిజినల్ చాయిస్ 90 ఎంఎల్ ప్యాకెట్లను అక్రమంగా అమ్మకాలు జరుపుతుండగా పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## 31న పెన్షన్లు పంపిణీ

**ఆదోని,ఆగస్టు 29,ప్రభాతవార్త :** ఈ నెల 31వ తేదీన పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు మున్సిపల్ కమీషనర్ రామచంద్రారెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధాప్య,వితంతు,వికలాంగులు,ఇతరులకు ప్రతినెల 1వ తేదీన చెల్లించాల్సి న పెన్షన్ ఈ సారి ఒకరోజు ముందు 31వ తేదీన ఉదయం 6గంటల నుండి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కావున పెన్షన్‌దారులు అందరు తమ ఇంటి వద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని ఆయన కోరారు.

## ధ్యాన్యణ చంద్ సాధించిన విజయాలతో యువత స్పూర్తి పొందాలి

**-కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు**



**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 29, ప్రభాతవార్తః** ధ్యాన్‌చంద్ సాధించిన విజయాలతో యువత స్పూర్తి పొందుతూ క్రీడల్లో ఉన్నత స్థానంలో రాణించాలని కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు. గురువారం స్థానిక అవుట్‌డోర్ స్టేడియంలో హాకి మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా జాతీయ క్రీడ దినోత ్సవ ర్యాలీని ఎంపీ బస్తిపాటి నాగరాజు, జేసి డా.బి నవ్య, పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ హాకి మా ంత్రికుడు ధ్యాన్‌చంద్ పుట్టిన రోజునే జాతీయ క్రీడా దినోత ్సవంగా ప్రకటించి వారిని గౌరవించుకోవడం జరిగిందన్నారు. క్రీడాకారుల్లో క్రీడా స్పూర్తిని నింపడానికి గాను వారి పేరును జాతీయ క్రీడా దినోత ్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ప్రతిఒక్క విద్యార్థిని నిత్య విద్యార్థిగా ఉంటూ క్రీడలతో పాటు చదువులో రాణించాలన్నారు. మేజర్ ధ్యాన్‌చంద్ ఒలంపిక్స్‌లో సాధించిన విజయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతిఒక్క క్రీడాకారుడు పథకాలు సాధించాలన్నారు. అలాగే క్రీడల్లో ఇతర దేశాలతో పోటీపడి పథకాల సాధనలో భారతదేశం ముందు ఉండేవిధంగా క్రీడాకారులు కృషిచేయాలన్నారు. జాయింట్ కలెక్టరు డా.బి నవ్య మాట్లాడుతూ ప్రముఖ హాకి మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జన్మదినం సందర ్భంగా జాతీయ క్రీడా దినోత ్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఒలంపిక్స్‌లో మూడుసార్లు దేశానికి పతకాలు సాధించడం జరిగిందని వాటిని స్పూర్తిగా తీసుకొని విద్యార్థులకు చిన్నప్పటి నుంచే విద్యతో పాటు క్రీడల్లో వారిని ప్రొత్సహించడం వల్ల వారి మనోవికాసానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి మాట్లాడుతూ ప్రముఖ హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా జాతీయ క్రీడా దినోత ్సవం జరుపుకోవడం చాల సంతోషంగా ఉందని వారు సాధించిన పతకాల వల్ల మనదేశానికి కీర్తి, ప్రతిష్టలు రావడం జరిగిందన్నారు. అంతకుముందు హాకి మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా ఎంపీ, జాయింట్ కలెక్టరు, పాణ్యం శాసన సభ్యులు, డిఎస్డీఓ, క్రీడా సంఘాల ప్రతినిధులు తదితరులు వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీని కర్నూలు ఎంపీ, జేసి, పాణ్యం ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించి రా ్యలీలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో డిఎస్డీఓ భూపతిరావు, జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి, సెట్కూరు సిఈఓ పివి రమణ, ఒలంపిక్స్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విఘాతం కలిగిస్తే చర్యలు ; ట్రాఫిక్ సీఐ

**ఆదోనిటౌన్, ఆగస్టు29, ప్రభాతవార్త;**

ట్రాఫిక్ రూల్స్‌కు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు హెచ్చరించారు. ఈ మేరకు గురువారం ఆదోని పట్టణం ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా భీమా సర్కిల్ నుంచి శ్రీనివాస భవన్ వరకు ఇరువైపులా రోడ్డు మీద అడ్డంగా ఉన్న తోపుడుబండ్లు, షాపుల యొక్క నేమ్ ప్లేట్స్, ఇతర టీ స్టాల్స్ అన్నీ వెనక్కి పెట్టించారు. వ్యాపారస్థులను ట్రాఫిక్‌కి ఆటంకం కలిగించరాదని కౌన్సిలింగ్ ఇచ్చారు. ట్రాఫిక్ రూల్స్ ప్రతిఒక్కరూ పాటించాలని ఆదేశించారు.

## ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవం

**కర్నూలు మున్సిపల్, ఆగష్టు 29, ప్రభాతవార్తః** కర్నూలు ఎన్‌ఆర్ పేట శ్రీలక్ష్మి పాఠశాలలో గురువారం ఘనంగా జాతీయ క్రీడాదినోత ్సవాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దీక్షిత్ మాధవిలత హాజరయి హాకి మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ర్యాలీని ఎంఆర్ పేట నుండి కొండారెడ్డి బురుజు వరకు ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా దీక్షత్ మాట్లాడుతూ ధ్యాన్ చంద్ భారతీయ మైదాన హాకీ క్రీడాకారుడు ఒక సుప్రసిద్ద భారతీయ హాకి ఆటగాడు హాకి క్రీడల్లో ప్రపంచ అత్యుత్తమ క్రీడాకారుల్లో ఒకడు. గోల్స్ చేయడంలో మంచి ప్రతిభ కనబరిచేవారు. భారతదేశానికి హాకిలో స్వర్ణయుగంగా పరిగణించదగిన 1928, 1932, 1936 ఒలంపిక్ క్రీడల్లో వరుసగా బంగారు పతకాలు సాధించారు. ప్రతి మనిషి జీవితానికి క్రీడలు చాల అవసరం అన్నారు. అనంతరం స్పోర్ట్స్ డే భాగంగా పతకాలు సాధించిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో తిరుమల ఆచారి, వ్యాయామ ఉపాధ్యాయులు లోకేష్, బెస్త నరేష్, ఎన్‌సిసి అఫీసర్ ఆర్ శ్యాంకుమార్, మిన్నెల, ఎన్‌సిసి అఫీసరు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుభాషా గొప్పతనాన్ని చాటాలి..!

**:- టిడిపి మండల కన్వినర్ ఈరన్న**

**పెద్దకడుబూరు,ఆగస్టు 29,ప్రభాతవార్త :** తెలుగుభాషా గొప్పతనాన్ని ప్రపంచం నలుమూలల చాటాలని అలాగే తెలుగు భాష పట్ల నిర్లక్ష్యం చేయకుండా రక్షించుకోవాల్సిన భాధ్యత మనందరిపై ఉందని టిడిపి మండల కన్వినర్ బసలదొడ్డి ఈరన్న అన్నారు. తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా ఆయన గురువారం విలేకర్లతో మాట్లాడుతూ తెలుగు భాష అభివృద్ధి కోసం కృషి చేసిన ఎంతోమంది మహనుభావులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుభాషను అభివృద్ధి చేయడంలో గిడుగు వెంకట రామమూర్తి సేవలు మరువలేమన్నారు. ఆయన జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. తెలుగు భాషా గొప్పతనం ఎప్పటికీ తగ్గదని దేశభాషలందు తెలుగు లెస్సని చాటి చెప్పమన్నారు. పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం వచ్చినా తెలుగు భాష పట్ల విద్యార్థులు ఆసక్తి తగ్గించుకోకూడదన్నారు.

## కోసిగి పీడీ ఖలీల్ అహ్మద్‌కు క్రీడా ప్రతిభా అవార్డు..

**- కర్నూలులో జిల్లా అధికారులతో ప్రశంస, సన్మానం..**

**కోసిగి, ఆగస్టు 29, ప్రభాతవార్త :** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ప్రతిభను కనపరిచిన క్రీడాకారులకు అందిస్తున్న అవార్డులకు గానూఈ సారి కోసిగి జిల్లా పరిషత్ బాలుర ఉన ్నత పాఠశాల పీడీ, పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు ఖలీల్ అహ్మద్‌కు ప్రతిభాఅవార్డు అందించారు..గురువారం కర్నూలులోని టౌన్ మోడల్ పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి క్రీడా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోసిగి బాలుర ఉన్నత పాఠశాల 2023లో ద్వితీయస్థానం, 2024లో తృతీయ స్థానంలో నిలిచేందుకు కృషి చేసిన పాఠశాల పీడీ ఖలీల్ అహ్మద్‌తో పాటు పాఠశాల పిఈటీ శ్రీరాములుకు జిల్లా ఉన్నత విద్యాధికారులు ప్రశంసతో పాటు, ఘనంగా సన్మానించి అవార్డును బహుకరించారు..జిల్లాలోనే మారుమూల ప్రాంతమైన కోసిగిలాంటి ప్రాంతంలోక్రీడలలో విద్యార్థులు ముందుకు వస్తుండడంతో పాటు చదువులో కూడా ఎంతో ప్రశంసలు పొందడం హర్షనీయమని వారు అన్నారు..ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో కోసిగి బాలుర ఉన్నత పాఠశాలకు క్రీడా అవార్డులు రావడంతో పీడీ ఖలీల్ అహ్మద్‌ను పాఠశాలఉపాధ్యాయ బృందం అభినందించింది..

## ఘనంగా తెలుగుభాషా, క్రీడా దినోత్సవ వేడుకలు

**- ప్రతిఒక్కరూ క్రీడల్లో రాణించాలని పిలుపు - కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు**

**గడివేముల, ఆగస్టు29, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో గురువారం తెలుగు భాషా దినోత్సవం మరియు క్రీడా దినోత్సవాన్ని గురువారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తెలుగుభాష్ష దినోత్సవం మరియు క్రీడా దినోత్సవం రెండు ఒకేరోజు కావడంచాలా సంతోషగా ఉందన్నారు. తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాష దినోత్సవం జరుపుకుంటారని చెప్పారు. గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకొచ్చి నిత్య వ్యవహారిక భాషలో ఉన్న తెలుగుభాషను తెలుగుభాషను ప్రపంచ నలుమూలల పరిచయం చేశారన్నారు. తెలుగుభాష ఖ్యాతి నేడు ప్రపంచం మొత్తం తెలుసునని చెప్పారు. అలాగే జాతీయ క్రీడా దినోత్సవం భారత హాకీ క్రీడాకారుడైన ధ్యాన్‌చంద్ గౌరవ సూచకంగా ధ్యాన్‌చంద్ పుట్టిన రోజున జరుపుకుంటామన్నారు. ధ్యాన్‌చంద్ నిబద్ధత, కృషి మరువలేనిదన్నారు. ప్రతిఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం యం.రామేశ్వరరావు, ఏఓ యం.బి.ఎన్.రాఘవేంద్రరావు, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, క్రీడా ఉపాధ్యాయులు, గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు భీమిశెట్టి మల్లికార్జున, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాల్మీకి బోయల ఎస్‌టి అంశంపై రాష్ట్రస్థాయి వర్క్‌షాప్

**ఆదోని రూరల్,ఆగస్టు 29,ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం(ఏపివిబిఎస్) ఆద్వర్యంలో సెప్టెంబరు 22వ తేదీన కర్నూలులో జడ్‌పి హాల్ నందు వాల్మీకి బోయల ఎస్‌టి అంశంపైన రాష్ట్రస్థాయి వర్క్‌షాపు(చర్చా సమావేశం) నిర్వహిస్తున్నట్లు వాల్మీకి నాయకులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చారిత్రక,సమకాలిన,అనుభావిక ఆధారాలతో కూలంకుషంగా చరి ్చించి పొలిటికల్,లీగల్ వంటి భవిష్యత్తు కార్యాచరణ,ప్రణాళికను రూపొందిద్దామన్నారు. వృత్తిలేని వాల్మీకి బోయలకు విద్యయే వృత్తి అని దానిని సాధించుటకు ఎస్‌టియే మన ఆయుధమన్నారు.

## ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో ముందుండాలి

**తుగ్గలి,ఆగస్టు 29,ప్రభాతవార్త**

ప్రతి విద్యార్థి ధ్యాన్ చంద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని చదువుతో పాటు క్రీడల్లో ముందుండాలని ఏపి పిఈటిఎస్ అండ్ ఎస్‌ఎ పిఈ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి, తుగ్గలి వ్యాయామ ఉపాధ్యాయుడు చందునాయక్ అన్నారు. గురువారం ఆదోని జోన్ వ్యాయామ ఉపాధ్యాయుల ఆద్వర్యంలో ఎమ్మెల్యే పార్థసారథి,విట్టా రమేష్‌ల సమక్షంలో జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకున్నారు. అలాగే మేజర్ ధ్యాన్‌చంద్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిఈటి చందు నాయక్ మాట్లాడుతూ క్రీడలతో శారీరక మానసిక దృఢత్వంతో పాటు అన్ని రంగాల్లో ఉన్నతంగా ఎదిగే అవకాశాలు వున్నాయన్నారు. అనంతరం ఆదోని జోన్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం గౌరవ అధ్యక్షులు నరసింహులు ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నరసింహ,నరసయ్య,రామన్న, ఆనంద్,రామ్మూర్తి,రాము,ఓబన్న,మాస్టర్ అథ్లెటిక్స్‌లో ఫ్రాన్స్‌లో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో పాల్గొన్న ఖాజాబందే నవాజ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పాణ్యం సీఐని కలిసిన టీడీపీ పార్టీ గ్రామాధ్యక్షురాలు

**గడివేముల, ఆగస్టు29, ప్రభాతవార్త;**

పాణ్యం సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డిని టీడీపీకి చెందిన బొల్లవరం గ్రామాధ్యక్షురాలు కె.సుభద్రమ్మ గురువారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. సీఐకు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, అసాంఘికశక్తుల ఆట కట్టించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకురాళ్లు హైమావతమ్మ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## వాహనాల ఫిట్‌నెస్ కోసం నంద్యాల ఆర్టీవో ఆఫీస్‌లో సంప్రదించాలి

**బేతంచెర్ల, ఆగస్టు29, ప్రభాతవార్త:** డోన్ నియోజకవర్గంలోని మూడు మండలాల అన్ని రకాల వాహన యజమానులు వారి వాహనాల ఫిట్‌నెస్ కోసం సెప్టెంబర్ 1వ తేది నుండి నంద్యాల ఆర్టీవో ఆఫీస్‌కు తీసుకువెళ్లి ఫిట్‌నెస్ సర్టిఫికెట్లను పొందవలసి ఉంటుందని రవాణ శాఖ కమిషనర్ నుండి ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు అందాయని డోన్ ఎంవీఐ క్రాంతికుమార్ గురువారం తెలిపారు. నియోజకవర్గంలోని డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాల్లో వాహనదారులు వారి వారి వాహనాల రెన్యువల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్లను పొందేందుకు నంద్యాల మండలంలోని చాబోలు ఆర్టీవో ఆఫీస్ నందు వాహనాలను తీసుకువెళ్లి అన్ని రకాల ధృవీకరణ పత్రాలను పొందవలసి ఉంటుందని ఆయన సూచించారు. వాహన యజమానులు ఈ విషయాన్ని గుర్తించాలని ఆయన కోరారు.

## నాటుసారా స్థావరాలపై దాడులు

**:- వెయ్యిలీటర్ల బెల్లం ఊట ధ్వంసం:- 5లీటర్ల నాటుసారా పట్టివేత**

**తుగ్గలి,ఆగస్టు 29,ప్రభాతవార్త**

తుగ్గలి పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాంపల్లి చెరువు దగ్గరలో ఉన్న బొగ్గుల గుట్ట వద్ద ఉన్న నాటుసారా స్థావరాలపై తుగ్గలి ఎస్ఐ కృష్ణమూర్తి తన సిబ్బందితో కలిసి గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో నాటుసారా తయారు చేసేందుకు ఉపయోగిస్తున్న వెయ్యిలీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి 5లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. బట్టి నిర్వాహకులను పట్టుకునేందుకు విచారణ చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఎవరైనా నాటుసారా తయారీ,అక్రమంగా మద్యం తరలింపు వంటి వాటికి పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దాడుల్లో కానిస్టేబుల్ కాశీ విశ్వనాథ్,వినోద్,హోంగార్డు రంగస్వామితో పాటు పలువురు పోలీసులు పాల్గొన్నారు.

## గులాంనబీ బాషాను పరామర్శించిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్, ఆగస్టు29, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని మంగళవారంపేట కాలనీకి చెందిన గులాంనబీ బాషా(పూలబాషా) బుధవారం సాయంకాలం ప్రమాదవశాత్తూ కిందపడడంతో బలమైన గాయమైంది. ఈ సమాచారం తెలుసుకున్న బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి వారి నివాసానికి వెళ్లి గులాంనబీ బాషాను పరామర్శించి భరోసాను కల్పించారు. అనంతరం చరవాణి ద్వారా సంబంధిత డాక్టర్‌తో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని బీసీ రాజారెడ్డి కోరారు. బీసీ రాజారెడ్డి వెంట టిప్‌టాప్ కలాం తదితరులు ఉన్నారు.

## ముదిమి వయసులో పాదయాత్ర పూర్తిచేసిన గోపాలకృష్ణ

**-గోపాలకృష్ణకు ఆర్యవైశ్యుల ఘనసన్మానం**

**మంత్రాలయం,ఆగస్టు 29,ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రం,బళ్ళారి జిల్లా,శిరుగుప్ప పట్టణానికి చెందిన గోపాలకృష్ణ తన 68సం.ల ముదిమి వయసులో సుమారు 2800 కి.మీ పాదయాత్ర పూర్తిచేసి ఔరా అనిపించాడు.ఈ పాదయాత్ర శిరుగుప్ప నుండి ఫిబ్రరి 22వ తారీఖున బయలుదేరి ప్రతిరోజు 15కి.మీ చొప్పున ఆగస్టు 15వ తారీఖు నాటికి వారణాసి చేరుకున్నాడు.అయితే మార్గమధ్యంలోని దేవాలయాల వద్ద ఏర్పాటు చేసిన భోజన,వసతి సౌకర్యాలను వినియోగించుకుంటూ తన పాదయాత్రను కొనసాగించాడు.ఈ యాత్ర పండరీపూర్,ఉజ్జయిని,మహా కాలేశ్వర్,షిర్డీ,త్రయంబుకేశ్వర్,ప్రయాగ్‌రాజ్ చుట్టుపక్కలనున్న దేవాలయాల మీదుగా వారణాసి వరకు సాగింది.తొమ్మిది రోజులపాటు వారణాసిలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల సహాయ సహకారాలతో వారణాసి నుండి బెంగళూరుకు విమానం ద్వారా చేరుకున్నారు.వీరి సమీప బంధువులు కారులో మంత్రాలయం తీసుకువచ్చారు.మంత్రాలయం చేరుకున్న గోపాలకృష్ణకు మంత్రాలయం ఆర్యవైశ్య సత్రం సూపర్‌వైజర్ లక్ష్మయ్యశెట్టి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు.గోపాలకృష్ణకు పాదపూజ నిర్వహించిశాలువాకప్పి సన్మానించారు. లోకకళ్యాణం కోసం పాదయాత్ర చేసినట్లు గోపాలకృష్ణ తెలియజేశారు.

## పశు సంవర్ధక శాఖ ఉద్యోగులు నిరసన

**నంద్యాల,ఆగస్టు 29,ప్రభాతవార్త:** పశు సంవర్ధక శాఖ ఉన్నతాధికారైన డిఎహెచ్ఓ వేధింపులు తాళ లేక జిల్లా పశువర్ధక డాక్టర్లు, కింది స్థాయి ఉద్యోగులు గురువారం విధులను భహిస్కారించి కార్యాలయం బయట నిరసన తెలిపారు.

## దత్తాత్రేయ స్వామివారికి విశేషపూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు29,ప్రభాతవార్త**

లోక కల్యాణం కోస ం శ్రీశైలక్షేత్రంలో గురువారంనాడు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు నిర్వహించబడ్డాయి.ప్రతి గురువారం దేవస్థానం(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ఈ పజ కార్యక్రమం నిరి ్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజను జరిపించబడింది.ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేష పూజలు నిర్వహించబడ్డాయి.లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు, ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు.అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్దుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయులు వారికి ఎంతో దగ్గర సంబందం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపసు ్సచేసారని ప్రతీతి.అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరీతీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు.వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

## ఘనంగా తెలుగుభాషా దినోత్సవ వేడుకలు

**పెద్దకడుబూరు,ఆగస్టు 29,ప్రభాతవార్త**

మండల పరిధిలోని కంబలదిన్నె గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు తెలుగుభాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నజీర్ భాష అధ్యక్షతన గిడుగు వెంకట రామమూర్తి,ధ్యాన్ చంద్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నజీర్‌భాష మాట్లాడుతూ గ్రాంధిక భాషను వ్యతిరేకిస్తూ వ్యవహారిక భాష కోసం గిడుగు వెంకట రామమూర్తి పంతులు చేసిన కృషికి కారణంగానే ఆయన పుట్టినరోజును తెలుగుభాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలియజేశారు. హాకీ మా ంత్రికుడు ధ్యాన్ చంద్ ఒలంపిక్స్‌లో భారతదేశానికి మూడుసార్లు స్వర్ణ పథకాలు సాధించి భారతదేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి తెలియేశారని కొనియాడారు. ఆయన జయంతిని మనం జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా తెలుగు,క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ అందచేశారు. పాఠశాల ఉపాధ్యాయులు ఈరన్న,వెంకటేశ్వర్లు,గుంటప్ప,ఉసేని,నబీసాహెబ్,దామోదర్,మహబూబ్ భాషా, మాలతి, విజయ్ కుమార్, శివన్న,శంకరప్ప,రాజేంద్రప్రసాద్,రవీంద్ర,మనోహర్,దొరబాబు,కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఖతిజాబీ మృతికి సంతాపం తెలిపిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్, ఆగస్టు29, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక ఖాజీవాడకు చెందిన అత్తార్ జహీర్, అత్తార్ సోహేల్‌ల నాయనమ్మ ఖతిజాబీ బుధవారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ఖాజీవాడకు వెళ్లి మృతురాలి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ ఖతిజాబీ కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అదే విధంగా ఎన్నో సంవత్సరాలుగా వారి కుటుంబంతో తమకు మంచి స్నేహ సంబంధాలు ఉండేవని బీసీ రాజారెడ్డి గుర్తు చేసుకున్నారు. బీసీ రాజారెడ్డి వెంట వెల్‌కమ్ ఫోటోస్టూడియో అల్తాఫ్, నుసి విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రొద్దుతిరుగుడు పంటకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**బేతంచెర్ల, ఆగస్టు29, ప్రభాతవార్త:**

ప్రొద్దుతిరుగుడు పూలను లద్ద పురుగు ఆశించి పంటకు తీవ్ర నష్టం కలిగించే అవకాశం ఉందని అలాంటి వాటిని పరిశీలించి వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని నందా ్యల ప్రాంతీయ వ్యవసాయ క్షేత్ర శాస్త్రవేత్త వెంకటరమణమ్మ రైతులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని హెచ్ కొట్టాల గ్రామంలో పరమేశ్వరుడు అనే రైతు సాగుచేసిన ప్రొద్దుతిరుగుడు పంటను ఆమె పరిశీలించారు. అనంతరం పంటను లద్ద పురుగు ఆశిస్తుందని ఇందుకు పురుగుల మందును పిచికారి చేయాలన్నారు. లేనియెడల పురుగులను గుర్తించి ఏరివేసే విధంగా చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. అలాగే ప్రతి రైతు పంట నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలని పంట నమోదు వల్ల ప్రభుత్వం అందించే అన్ని రకాల రాయతీలు, ఇతర ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుందని వ్యవసాయాధికారులు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మధు, మహమ్మద్, రైతు సేవా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి...

**- జేఎస్‌డబ్ల్యూ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో విద్యార్తులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ**

**గడివేముల, ఆగస్టు29, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని ఆరు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు గురువారం జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం వారు హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలను పురస్కరించుకుని స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. క్రీడా దినోత్సవం పురస్కరించుకొని గడివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం వారు గడివేముల జెడ్పీహెచ్ స్కూల్, కస్తూరిబా పాఠశాల, బిలకలగూడూరు యూపీ స్కూల్, ఉర్దూ స్కూల్, కరిమద్దెల జిల్లా పరిషత్ పాఠశాల, బూజునూరు ఎలిమెంటరీ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు జేఎస్‌డబ్ల్యూ ప్లాంట్ హెడ్ నవనీత్‌చౌహాన్, సీఎస్‌ఆర్ హెడ్ రవికుమార్ చేతులమీదుగా వాలీబాల్, త్రోబాల్, హ్యాండ్ బాల్, క్యారం బోర్డులు, సెటిల్ బ్యాట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని పిలుపునిచ్చారు. హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని క్రీడా దినోత్సవాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. విద్యార్థుల సంక్షేమానికి జేఎస్‌డబ్ల్యూ తరపున పలు సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం తెలుగుభాషా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. తెలుగుభాష ఆవిర్భావం, గొప్పతనం, కవుల కృషిపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీఎస ఆర భాస్కర్, ఎంఈఓ విమల వసుంధరదేవి, పాఠశాల హెచ్‌ఎం ఇమ్మానియేల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన క్రీడా యోధుడు ధ్యాన్‌చంద్..

## - హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్‌ను మరిచిన ప్రభుత్వాలు..
## - మరుగున పడుతున్న జాతీయ క్రీడా దినోత్సవం..

**కోసిగి, ఆగస్టు 29, ప్రభాతవార్త**

ఒలంపిక్స్‌లో భారతదేశ కీర్తి పతాకాన్ని రెపరెపలాడించి హాకీలో ప్రపంచ దేశాలకు దిశ నిర్ధేశించిన క్రీడాయోధుడు ధ్యాన్‌చంద్‌ను ప్రభుత్వాలు మరిచిపోయినట్లు తెలుస్తోంది.. ముఖ్యంగా ఆయన గురించి ఆలోచించే ఓపిక గానీ, ఆయన చూపిన మార్గంలోనడవాలని గానీ నేటి ప్రభుత్వాల్లో కనిపించడం లేదు..1905 ఆగస్టు 29న అలహాబాద్‌లో జన్మించిన ధ్యాన్‌చంద్ క్రీడల్లో మేటిగా నిలిచి భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటిజెప్పారు..వృద్ధుల దినోత్సవం, బాలల దినోత్సవం, తల్లుల దినోత్సవం, ప్రేమికుల రోజు ఇలా ఎన్నో ఏళ్లుగా ఎంతో ఘనంగా దినోత్సవాలుజరుపుకుంటున్నాం..కానీ జాతీయ క్రీడా దినోత్సవం అని ఒకటి ఉన్నదనే విషయం మాత్రం అందరూ మరిచిపోతున్నారు.. నేటితరానికి ఆగస్టు 29న హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ పుట్టిన రోజున జాతీయ దినోత్సవం సంబరాలు జరుపుతామని నామమాత్రమే తెలుసు..హాకీ మాంత్రికుడుగా వెలుగుతున్న ధ్యాన్‌చంద్ గురించి పాఠ్యాపుస్తకాలలో చేర్పించి భావి తరాల పిల్లలకుతెలియజేయాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వాలపై ఉంది..రియో ఒలంపిక్స్‌కు 118 మందితో కూడిన బృందం వెళ్లితే కేవలం రెండు అంటే రెండే పతకాలు దక్కాయంటే మన దేశంలోక్రీడల పతనాన్ని అంచనా వేయవచ్చు.. ఇలాంటి పరిస్థితిని ధ్యాన్‌చంద్ ఎన్నడు ఊహించలేదు.. భవిషత్ తరాలు ఇలా విఫలంఅవుతాయని అనుకోలేదు..ఒలంపిక్స్‌లో భారత కీర్తి పతాకాన్ని రెపరెపలాడించి హాకీలో ప్రపంచ దేశాలకు భారతదేశం యొక్కప్రఖ్యాతలను చాటిచెప్పిన ఆ క్రీడాయోధుడు గురించి ఎంత చెప్పినా తక్కువే అనిపిస్తోంది.. ధ్యాన్‌చంద్ అసాధారణ ప్రతిభా పాఠవాలను వివరించడం సూర్యుడిని దివిటితో చూపడమే అవుతుంది..5.3 అడుగుల ఎత్తుతో బక్క పలుచగా ఉండే ధ్యాన్ చంద్‌చాలా సాధారణ వ్యక్తిగా కనిపించేవారు.. మైదానంలో ఆటకు దిగేందుకు ప్రత్యర్థి జట్లు అతడిని పట్టించుకునే వారు కాదు..కానీ తను హాకీ స్టిప్..ఎందుకంటే ఆటలో బంతి మరొకరికి అందటం అసాధ్యమే..ముఖ్యంగా 1936లో బెర్లిన్ ఒలంపిక్స్‌లలో భారత్ స ్వర్ణపతకాలు సాధించడం లో ధ్యాన్‌చంద్ పోషించిన పాత్ర అసాధారణం.. అంతర్జాతీయ కెరీర్‌లో 400కు పైగా గోల్స్ సాధించడమేధ్యాన్‌చంద్ సామర్థ్యానికి ప్రతీక. హాకీపై అతనికి ఉన్న పట్టును నిరూపించే ఎన్నో



సంఘటనలు కోకొల్లలు..అందులో భాగంగానే 1936 బెర్లిన్ ఒలింపిక్స్‌లో ధ్యాన్‌చంద్ ఎనలేని ప్రతిభను కనబరిచారు..భారత్ తొలి మ్యాచ్ ఆడిన వెంటనే పోస్టర్లు వెలిసాయి..ధ్యాన్‌చంద్ ఆటను చూసేందుకు రావాలంటూ నిర్వాహకులు ప్రకటనలు ఇవ్వగా ఆ తరువాత భారత్ ఆడే ప్రతి మ్యాచ్‌కిస్టేడియం ప్రేక్షకులతో కిక్కిరిసి పోయేది.. ఇతర దేశా క్రీడాకారులను మెచ్చుకునే అలవాటు లేని జర్మనీ మీడియా, అక్కడి అభిమానులుకూడా ధ్యాన్‌చంద్ ఆటకు దాసోహం అవ్వడం విశేషం..జర్మనీ నియంత హిట్లర్ సైతం ధ్యాన్‌చంద్ ఆట తీరును చూసి మంత్రముగ్దులు అయ్యేవారు..ధ్యాన్‌చంద్ లాంటి ఆటగాడు జర్మనీలో ఉండాలని ఉబలాట పడ్డాడు.. వెంటనే ధ్యాన్‌చంద్‌కు జర్మనీపౌరసత్వంతో పాటు ఆర్మీలో కల్నల్ హోదాను ఇస్తామని ప్రతిపాదించారు.. బ్రిటీష్ ఆర్మీలో అప్పటికే కేవలం మేజర్ ర్యాంకులో ఉన్నప్పటికీ ధ్యాన్‌చంద్ ఆ ప్రతిపాదనను త్రోసిబుచ్చారు.. ధ్యాన్‌చంద్ గొప్ప ఆటగాడే కాదు గొప్ప దేశ భక్తుడు కూడా.. డబ్బుకుమాత్రమే ప్రాధాన్యత ఇస్తున్న ఈ తరం క్రీడాకారులకు అలాంటి అవకాశం వస్తే ఏమి చేసేవారో ఊహించడం కష్టం ఏమి కాదు..కానీ ధ్యాన్‌చంద్ మాత్రం దేశాన్ని వీడడానికి ససేమిరా అన్నారు..ఆయన జయంతి ఆగస్టు 29వ తేదిని భారత ప్రభుత్వం జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రకటించి తనను తానుగా గౌరవించుకుంది..కీర్తిని అందించిన ధ్యాన్‌చంద్ తన 74వ ఏట అంటే 1979 డిసెంబరు 4న మరణించి తన కీర్తిని మిగిల్చారు..

**ప్రముఖుల ప్రశాంసలు:** క్రికెట్ లెజెండ్ డోనాల్డ్ బ్రాడ్‌మ్యాన్ 1932లో భారత హాకీ జట్టు ఆస్ట్రేలియాలో పర్యటించినప్పుడు ఒక మ్యాచ్‌ను చూసిధ్యాన్‌చంద్ నైపుణ్యానికి అతను గోల్స్ చేసే తీరుకి డోనాల్డ్ ముగ్దుడయ్యాడు.. క్రికెట్‌లో పరుగులు సాధించినట్లుసులభంగా ధ్యాన్‌చంద్ సాధిస్తున్నాడని బ్రాడ్‌మ్యాన్ ప్రశాంసించాడు.. ఆస్ట్రేలియాలో వియత్నాలో అభిమానులు జేజేలుఅర్పించారు..ఇలాంటి అరుదైన సత్కారం, గౌరవం ఎప్పుడు ఎక్కడా మరే క్రీడాకారునికి లభించలేదు.. ధ్యాన్‌చంద్‌కు భారతదేశం అర్పించే ఘన నివాళి..

## తెలుగు భాషను కాపాడుకోవాలి..!

**- ఎస్‌టియు రాష్ట్ర నాయకులు బంటనహాల్ నాగరాజు**

**ఆలూరు,ఆగస్టు 29,ప్రభాతవార్త :** తెలుగు భాషను కాపాడుకోవాలని ఎస్‌టియు రాష్ట్ర నాయకులు బంటనహాల్ నాగరాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని అరికెర గ్రామ సమీపంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల,పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం మరియు మాతృభాష దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఎస్‌టియు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం గిడుగు రామమూర్తి,ధ్యాన్‌చంద్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బంటనహాల్ నాగరాజు మాట్లాడుతూ ఆయా రంగాలలో చేసిన కృషిని కొనియాడుతూ తెలుగు భాష యొక్క ప్రాముఖ్యతను తెలుగు భాషను కాపాడుకోవాలని మరియు వికాసానికి ఆటలు ఎంతో ముఖ్యమైనవన్నారు. చదువుతో పాటు ఆటలలో కూడా విద్యార్థులు పాల్గొనాలని సూచించారు. అలాగే విద్యార్థులు కష్టపడి కాకుండ ఇష్టపడి చదివితేనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ సుధాకర్ రాజు,అధ్యాపకులు లక్ష్మన్న,మనోరాజ్, మల్లికార్జున,ఉపాధ్యాయులు విద్యాసాగర్,శ్రీనివాసులు,బాలచంద్రుడు,లైబ్రేరియన్ విజయ్‌కుమార్, ప్రశాంత్, నబీరసూల్, మల్లికార్జున, కేర్ టేకర్ రామాంజనేయులు,బసవరాజు,ప్రదీప్‌కుమార్ తదితరులున్నారు.

## నూతన అధికారులను కలిసిన వైసిపి నాయకులు

**మంత్రాలయం,ఆగస్టు 29,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రభుత్వ అధికారులను వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి,ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.సిఐ పుల్లెం రామాంజులు,తహశిల్దార్ సల్కాపురం రవి,ఎస్ఐలు పరమేష్ నాయక్,విజయ్ కుమార్‌ను కలిసి వీరికి దుశ్శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఎంఎల్ఏబాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు అధికారులను కలిసినట్లు నాయకులు తెలిపారు.అనంతరం మండలంలోని పలుఅంశాలపై అధికారులతో చర్చించారు.వీరివెంట నాయకులు మల్లికార్జున,ఉప సర్పంచ్ పరమేష్,జనార్ధన్‌రెడ్డి,వడ్డే నారాయణ,సూగూరు లక్ష్మయ్య,వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు



**మిడుతూరు,ఆగస్టు 29,ప్రభాతవార్త:** స్థానిక కస్తూరిబా బాలికల జూనియర్ కళాశాలలో హ్యాండ్స్ పియు స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగా:హన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా డాక్టర్.తిరుపతి మాట్లాడుతు హెచ్ఐవి ఏ రకంగా సోకుతుంది ఆ వ్యక్తికి చేసిన నీడిల్ తో మరొకరికి చేయడం, హెచ్ఐవి కలిగిన రక్తమార్పిడి వల్ల,సురక్షితమైన దాంపత్య జీవితం లేని ఇలాంటి కారణాల వలన హెచ్ఐవి బారిన పడతారని, కరచాలనం వలన, కలిసి భోజనం చేయడం, నిద్రించడం వలన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థినీలకు సూచించారు. అలాగే సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ సత్యనారాయణ మాట్లాడుతు రక్త పరీక్షలు చేయడం ద్వారా వ్యాధి నిర్ధారణ చేయవచ్చని, ముఖ్యంగా ట్రై డాట్ టెస్టులు,ఎలిషా టెస్ట్ ద్వారా హెచ్ఐవి వ్యాధిని నిర్ధారణ చేయవచ్చునని ఆయన తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు హెచ్ఐవిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అమ్మాయిలు మరి ముఖ్యంగా అప్రమత్తంగా ఉండాలన్నారు. హెచ్ఐవి సోకిన వ్యక్తికి ఇమ్యూనిటీ పవర్ తగ్గిపోతుందని ఆసమయంలో కొన్ని వ్యాధులు సంక్రమిస్తాయని అవి నయమం కాక పోవచ్చు తర్వాత టీవీ రోగం అటాక్ కావచ్చని జబిన్ ల్యాబ్ టెక్నీషియన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ ఆఫీసర్ శ్రీజహ్యాండ్స్, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలుగు భాషను పరిరక్షించుకుందాం..!

**పత్తికొండ,ఆగస్టు 29,ప్రభాతవార్త**

తెలుగు భాషను పరిరక్షించుకుందామని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భ్రమరాంబ అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం,జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రధానోపాధ్యాయురాలు భ్రమరాంబ వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి,ప్రఖ్యాత హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు మన తెలుగుభాషను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే మన ఆరోగ్యాన్ని రక్షించే సాధనం క్రీడ అని ప్రతిఒక్కరు నిత్యం వ్యాయామం చేస్తూ క్రీడలలో పాల్గొనాలన్నారు. గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకొచ్చి నిత్యవ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్ని తెలియజెప్పిన మహనీయుడు గిడుగు రామమూర్తి అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు రుక్మిణి ధ్యాన్ చంద్ గొప్పతనాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష ఉపాధ్యాయునిలు పద్మావతి,చాముండేశ్వరి,సత్యనారాయణలు మాట్లాడారు. కార ్యక్రమంలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్లు దుకాణాల్లో అంతా కల్తీ కల్లు..

**-వేళాపాలాలేని కల్లు విక్రయాలు..-కల్తీ కల్లును అరికట్టాలని పోలీసులకు ఫిర్యాదు..**

**వందగల్లు(కోసిగి), ఆగస్టు 29, ప్రభాతవార్త :**



కల్లు విక్రయాల్లో అంతా కల్తీ జరుగుతోందని, దీనిని సేవించడం ద్వారా యువత భవిత పాడై పోతోందని, ముఖ్యంగా గ్రామాల్లోవేళాపాల లేకుండా కల్లు విక్రయాలు జరుగుతుండడంతో గ్రామీణ యువకులు కల్లుకు బానిసలుగా మారుతున్నారని, కల్తీ కల్లునుఅరికట్టాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.. మండల పరిధిలోని వందగల్లు గ్రామంలో ఉన్న కల్లు దుకాణంలో అంతా కల్తీజరుగుతోందని, ముఖ్యంగా కల్లు విక్రయాలకు సమయ పాలన లేక పోవడంతో ఈ దుస్థితి కొనసాగుతుందని బిజెపి కార్యదర్శితిక్కన్న పోలీసులకు ఫిర్యాదు చేసారు.. గురువారం బిజెపి మండల అధ్యక్షులు పెండెకంటి రాముడుతో కలసి వందగల్లు తిక్కన్నకల్తీ కల్లును అరికట్టాలని వినతి పత్రం ఇచ్చారు.. అనంతరం తిక్కన్న మాట్లాడుతూ యువకులు, కూలీ పనులు చేసేవారు మంచినీరు తాగినంత సులభంగా కల్తీ కల్లు తాగటంతో ఆరోగ్యం క్షీణించి వ్యాధుల బారిన పడుతూ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని వందగల్లు గ్రామస్తులు తెలుపుతున్నారు.. ముఖ్యంగా పాఠశాలకు సమీపంలో ఈ కల్లుదుకాణంఉండడంతో విద్యార్థులు ఆ వైపు వెళ్తున్నారని, వారు కూడా ఈ కల్తీకల్లుకు బానిసలు అయ్యే అవకాశం ఉంటుందని తిక్కన్న అన్నారు. ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం పట్ల స్పందించడం లేదని, పలుమార్లు ఈ కల్తీకల్లు విక్రయాలపై సంబందిత అధికారులకు ఫిర్యాదులుచేసినప్పటికీ వారు స్పందించడం లేదని, కనీసం దాడులు కూడా జరపడం లేదని, విచారణ కూడా చేపట్టలేదని వాపోయారు..ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈత చెట్టుకు గీత గీసి వచ్చిన కల్లును మాత్రమే విక్రయించాల్సి ఉంటుందని, అయితే ఇక్కడఈత చెట్లు లేనప్పటికి రోజు సుమారు 10 నుండి 11 డ్రమ్ముల వరకు కల్తీ కల్లును తయారు చేసి విక్రయిస్తున్నారన్నారు..కల్లులో మత్తును కలిగించే క్లోరోఫామ్‌తో పాటు ఇతర కెమికెల్స్‌ను ఉపయోగించి పూర్తిగా మత్తు వచ్చేలా కల్లును తయ్యారు చేసి అధికంగా విక్రయిస్తుండడంతో కోసిగి నుండి యువకులు వచ్చి ఈ కల్తీకల్లును సేవించి ప్రమాదాలకు గురవుతున్నారని, ఒకదశలోప్రాణాలు సైతం పోగొట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.. ఇప్పటికైన ఈ అసాంఘీకకార్యకలాపాలపై దృషి సారించి చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్ఐ చంద్రమోహన్‌కు గ్రామస్తులు ఫిర్యాదు చేసారు..

## ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**- తెదేపా సీనియర్ నాయకులు ఎల్లార్తి గాదిలింగప్ప**

**హోళగుంద,ఆగస్టు 29,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెదేపా సీనియర్ నాయకులు ఎల్లార్తి గాదిలింగప్ప,మాల రామన్న,మహేష్‌లు అన్నారు. గురువారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్, యువ నాయకుడు గిరి మల్లేష్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ఎల్లార్తి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం సిఎం చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు ఒక్కొక్కటిగా అమలు చేస్తారన్నారు. అలాగే ఎల్లార్తి గ్రామంలో జరిగిన ఎస్ఎంసి ఎన్నికల్లో చైర్మన్,వైస్ చైర్మన్లుగా ఎన్నికైన వారికి వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ప్రహ్లాద్,శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

## టిఏల సమస్యలను పరిష్కరించాలి

**ఆదోని,ఆగస్టు 29,ప్రభాతవార్త :**



టెక్నికల్ అసిస్టెంట్స్ సమస్యలను పరిష్కరించాలని జిల్లా టెక్నికల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే పార్థసారథిని కోరారు. గురువారం కర్నూలు జిల్లా టెక్నికల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ నాయకులు ఎమ్మెల్యే పార్థసారథిని కలిసి శుభాకాంక్షలు తెలిపి టిఏల యొక్క సమస్యలను తెలియజేశారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్స్ యొక్క సమస్యల గురించి తాము ఎదుర్కొంటున్న పరిస్థితుల గురించి ఎమ్మెల్యేకు వివరించినట్లు తెలిపారు. మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. అనంతరం టెక్నికల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుమలేష్,ఉపాధ్యక్షుడు ఆనంద్,ట్రెజరరీ బషీర్ తదితరులు ఎమ్మెల్యే పార్థసారథిని శాలువా,పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బిసి బాలుర,బాలికల వసతి గృహ ఏర్పాటుకు చర్యలు చేపట్టండి

**దేవనకొండ,ఆగస్టు 29,ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ప్రభుత్వ బిసి బాలుర,బాలికల వసతి గృహ ఏర్పాటుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు మధు,భాస్కర్‌లు డిమాండ్ చేశారు. గురువారం దేవనకొండకు వచ్చిన ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షికి ఏఐఎస్ఎఫ్ మండల ప్రతినిధి బృందం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జిల్లా నిత్యం కరువు,కాటకాలకు నిలయంగా మారిందన్నారు. ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి మండల కేంద్రంలో మూసివేసిన బిసి బాలుర వసతి గృహాన్ని పున:ప్రారంభించి,బిసి బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని,మండల కేంద్రంలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాలను ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ఇజాజ్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మైనరు బాలిక కుటుంబానిక రూ 50లక్షల ఎక్‌గ్రేసియా ఇవ్వాలి

**కోవెలకుంట్ల, ఆగస్టు 29,ప్రభాతవార్త :**



కోవెలకుంట్ల పట్టణ ంలో మైనరు బాలిక దివ్యాంగురాలై అత్యాచారము లైంగిక దాడి చేసిన వారికి యావజీవశిక్ష విదించి బాలిక కుటుంబానికి రూ 50లక్షలు ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని దివ్యాంగుల సంఘం అద్యక్షులు దేవరాజు కోరారు. పట్టణంలో దివ్యాంగుల సంఘం అద్వర్యములు ర్యాలీ నిర్వహించి యస్ఐకి వినతి పత్రము అందించారు.

## ఈక్రాప్ బుకింగ్ ఆకస్మిక తనిఖీ

**హోళగుంద,ఆగస్టు 29,ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్నహ్యాట,నెరణికి గ్రామాల్లో జరుగుతున్న ఈక్రాప్ బుకింగ్‌ను మండల వ్యవసాయాధికారి ఆనంద్ లోకాదళ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులు వేసిన పంటలను పొలాలకు వెళ్లి పంటనమోదు చేయాలన్నారు. మండలంలో ఉండే ప్రతిరైతు వారు వేసిన పంటను దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రానికి వెళ్లి ఈక్రాప్ బుకింగ్,ఈకెవైసి తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. ఈక్రాప్ బుకింగ్,ఈకెవైసి సెప్టెంబరు 15వ తేదీలో చేయించుకోవాలని సూచించారు. ఈక్రాప్ బుకింగ్ చేయించుకోకపోతే ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు అందవన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విరుపాక్షి,విఏఏ తస్లీం,రమణానాయక్,ఎంపిఈఓ నరసింహ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాష దినోత్సవం

**కొలిమిగుండ్ల, ఆగస్టు29, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని పెటి ్నకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఘనంగా తెలుగు భాష దినోత్సవం జరుపుకున్నారు. అలాగే జాతీయ క్రీడా దినోత్సవాన్ని కూడా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం వారు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుధాకర్ గుప్తా, మండల విదా ్యశాఖ అధికారులు రాజయ్య, అబ్దుల్ కలాం పాల్గొన్నారు. ఈ సందర్బంగా వక్తలు వై.వి.ఎస్.నారాయణరెడ్డి, గు ్రప్ప తెలుగు భాష ఔనత్యాన్ని గురించి, గిడుగు రమణమూర్తి గురించి చాలా చక్కగా ఉపన్యాసించారు. తెలుగు భాషకు సేవ చేస్తున్న తెలుగు పండితులైన కె.వి.రమణయ్య, గుర్రప్ప మరియు వ్యాయామ ఉపాధ్యాయుని గంగాదేవిలను ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో ఏపీయుఎస్ జిల్లా అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, మండల అధ్యక్షులు వెంకటేష్ నాయక్, మండలంలోని తెలుగు పండితులు, తెలుగు భాషాభిమానులు, కళాకారులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏడిఏ

**నంద్యాల,ఆగస్టు 29,ప్రభాతవార్త:**



మండలంలోని పలు ఎరువుల దుకాణాలను సహాయ వ్యవసాయ సంచాలకులు డి.రాజశేఖర్, మండల ఏవో ప్రసాద్‌రావు సంజీవరెడ్డి ఏజెన్సీస్, మారుతి ట్రేడింగ్ కంపెనీ, సుధీ రాఘవేంద్ర ఏజెన్సీస్ లను ఆకస్మిక తనిఖీలు చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏడిఏ మాట్లాడుతు రైతుల కొరకు మండలంలో డీలర్ల దగ్గర సుమారు 560 మెట్రిక్ టన్నులు మరియు రైతు సేవా కేంద్రాల మందు సుమారు 100 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని కావున రైతులు ఎవకవరూ ఆంధోళన చెందాల్సిన అవసరం లేదని భవిషత్తులో యూరియా అవసరం మేరకు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. కంపెనీ ప్రతినిధులు మరియు హోల్‌సేల్ దుకాణం మరియు రిటైల్ దుకాణం యజమానులు రైతులకు కొరత రాకుండా సక్రమంగా సరఫరా చేయాలని తెలిపారు. దుకాణాల యజమానులు రిజిష్టర్ మరియు గ్రౌండ్ బ్యాలెన్స్ సమానంగా ఉండేలా చేడాలన్నారు. అలాగే ఎమ్మార్పీ రేట్ల కంటే అధిక ధరలకు విక్రయించరాదని ఎరువులు కొన్న ప్రతి రైతుకు బిల్లు వేసి ఇవ్వాలని తెలిపారు. చట్టానికి లోబడి వ్యాపారం చేసుకోవాలని హెచ్చరించారు.

## చైతన్య స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

**ఆదోని,ఆగస్టు 29,ప్రభాతవార్త**

పట్టణంలోని చైతన్య స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధణాపురం ఉదయ్ డిమాండ్ చేశారు. గురువారం ఉపవిద్యాశాఖాధికారి కార్యాలయంలో ఇంచార్జ చంద్రశేఖర్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా ఉదయ్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రైవేటు స్కూల్ అయిన చైతన్య స్కూల్‌లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజుల పట్టిక వేయకుండ ఇష్టానుసారంగా రకరకాల పేర్లతో స్కూల్ ఫీజు,యూనిఫాం,బుక్స్,ట్యూషన్ ఫీజు ఇలా వేలకు వేలు ఫీజులు దోపిడీ చేస్తున్నారన్నారు. అలాగే పదవ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులంటూ ప్రభుత్వ నిబంధనలను పాటించకుండ ఉదయం 8గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు క్లాసులు నిర్వహిస్తున్నారన్నారు. తక్షణమే చైతన్య స్కూల్‌పై విచారణ జరిపి గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ నాయకులు కిరణ్ మోహన్,హరికృష్ణ,విక్రమ్,తేజ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు అనేపదంలోనే ఎంతోమాధుర్యంవుంది

**పగిడ్యాల, ఆగస్టు 29,ప్రభాతవార్త :** తెలుగు అనేపదంలోనే ఎంతో మాధుర్యంవుందనీ ప్రిన్సిపాల్ సుజన అన్నారు. మండల కేంద్రమైన పగిడ్యాల ఏపి మోడల్‌స్కూల్‌లో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో గురువారం " తెలుగుభాషాదినోత్సవం" సందర్భంగా గిడుగు వెంకటరామమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళుఅర్పించారు. ఘణంగా తెలుగుభాష దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుజన తెలుగు ఉపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ తెలుగుభాషలోనే ఎంతో మాధుర్యువుందనీ, తేనెలొలుకు భాషమన తెలుగుభాష, అమ్మదనం నిండిన మన తెలుగుభాష అన్నారు. గిడగు వెంకటరామమూర్తి గ్రాంధిక భాషలో ఉండే పాఠ్యాంశాలను వాడుకభాషలోకి మార్చేందుకు ఎంతో కృషిచేశారనీ ఆయన సేవలను ప్రిన్సిపాల్ సుజన కొనియాడారు. తెలుగు ఉపాధ్యాయులురాలు ప్రసన్నలక్ష్మి, శ్యామల తెలుగుభాష దినోత్సవం గురించి వివరించారు. విద్యార్థులు తెలుగులో చక్క మాట్లాడటం గమనార్హం. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## నేలతలమర్రి గ్రామ సచివాలయంలో స్పెషల్ ఫీవర్ సర్వే నిర్వహించి వైద్య సిబ్బంది

**దేవనకొండ,ఆగస్టు 29,ప్రభాతవార్త**

దేవనకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నేలతలమర్రి గ్రామంలో స్పెషల్ ఫీవర్ సర్వే రెండో దశ కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామంలో ఇంటింటికి తిరిగి జ్వరం వచ్చిన వారికి రక్త పూతలు తీయడం జరిగింది. తదనంతరం దేవనకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో ఎవరికైనా మలేరియా,డెంగ్యూ ఉన్నట్లయితే వారికి వెంటనే ఆ వ్యాధికి సంబంధించిన ట్రీట్మెంట్ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే వైరల్ ఫీవర్,టైఫాయిడ్ ఉన్న వ్యాధిగ్రస్తులకు పరీక్షలు న్విహించాలని సచివాలయ సిబ్బంది,ఏఎన్ఎం,ఎంఎల్‌హెచ్‌పిలకు సూచించారు. అలాగే గ్రామస్తులు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో సబ్ యూనిట్ అధికారి సాయిబాబా,సూపర్‌వైజర్ శ్రీధర్,ఏఎన్ఎం,ఎంఎల్‌హెచ్‌పి,ఆశాలు పాల్గొన్నారు.

## రాష్ట్ర విద్య,వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయండి

**ఆలూరు,ఆగస్టు 29,ప్రభాతవార్త :** వచ్చే నెల 2,3,4,5వ తేదీల్లో అనంతపురం పట్టణంలో జరుగు పిడిఎస్‌యు రాష్ట్ర విద్య,వైజ్ఞానిక తరగతులను మరియు జనరల్ కౌన్సిల్‌లను జయప్రదం చేయాలని పిడిఎస్‌యు తాలుక కార్యదర్శి మునిస్వామి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణలో పిడిఎస్‌యు వాల్‌పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్బంగా మునిస్వామి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్య వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు కార్యచరణను రూపొందించుకోవడం కోసం అనంతపురం పట్టణంలో యాదవ భవన్ నందు రాష్ట్ర క్లాసులు మరియు జనరల్ కౌన్సిల్‌లను నిర్వహిస్తున్నామన్నారు. ఈ రాష్ట్ర క్లాసులకు రాష్ట్రంలో అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. ముఖ్యంగా కేంద్రప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానాన్ని అమలు చేస్తూ విద్యావ్యవస్థను ప్రైవేటీకరణ,కాషాయీకరణ చేయడానికి సిద్దమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 3,4,5తరగతుల విలీన ప్రక్రియ ద్వారా గత ప్రభుత్వం 18వేల ప్రాథమిక పాఠశాలలు మూసివేశారన్నారు. దానికి సంబంధించి 84,85,117జీఓలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకీ,హనుమేష్, మధు,సాయి,ఈశ్వర్,నాగరాజు,రవి తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీకొండపై దిగ్విజయంగా రుద్రహోమం

**పత్తికొండ,ఆగస్టు 29,ప్రభాతవార్త**

పట్టణంలోని స్థానిక డిగ్రీ కళాశాల వెనుకన్న పార్వతీకొండపై వెలసిన శ్రీ పార్వతీ పరమేశ్వర దేవాలయం నందు గురువారం ఆరుద్ర నక్షత్రంలో రుద్ర హోమం,గణపతి పూజ,మహా సంకల్పం,పుణ్యాహవచనం,కలస పూజ,మహాన్యాసక పూర్వక ఏకాదశి,రుద్ర పారాయణం,గణపతి ఆంజనేయస్వామి నవగ్రహ పార్వతీదేవి రుద్రహోమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఎంపిపి ఎస్ నాగరత్నమ్మ హాజరయ్యారు. ఈ హోమ కార్యక్రమాలు వీరసేవ గురుకుల చంద్రశేఖర్ శివాచార్య శిష్య బృందం వారి ఆధ్వర్యంలో నిర్విఘ్నంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయ ధర్మకర్త బిటి ఈరన్న,మాజీ ఎంపిపి నాగరత్నమ్మలు మాట్లాడుతూ ఆరుద్ర నక్షత్రం నందు రుద్రహోమం జరిపించడం లోక కళ్యాణానికి ఎంతో శ్రేయస్కరమని ఈ హోమం ద్వారా ప్రజలు సుఖశాంతులతో జీవనం కొనసాగిస్తారన్నారు. పాడిపంటలు సమృద్ధిగా ఉంటాయని,ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లుతారన్నారు. పార్వతీ కొండపై పరమశివుని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నుండి నేటివరకు ఏ కార్యక్రమం తలపెట్టినా నిర్విఘ్నంగా జరగడం విశేషమని వారన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. హోమాధి కార్యక్రమాల అనంతరం అభిషేక తీర్థ ప్రసాదాలు భక్తాదులకు స్వాముల వారి చేత నుండి సమర్పించారు.

## ఘనంగా తెలుగుభాషా దినోత్సవం

**ఆదోని రూరల్,ఆగస్టు 29,ప్రభాతవార్త**

పట్టణంలోని స్థానిక విశ్వనారాయణ జూనియర్ మరియు ఒకేషనల్ కళాశాలలో గురువారం తెలుగుభాషా దినోత్సవం,గిడుగు రామమూర్తి పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రిన్సిపల్ మల్లికార్జున గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తెలుగుభాషకు గిడుగు రామమూర్తి పంతులు చేసిన సేవలు కొనియాడారు. అలాగే తెలుగు ఉపాధ్యాయులు మలేకార్ నాగజ్యోతిని సతీసమేతంగా సన్మానించారు. తెలుగు భాష సాహిత్యం,వ్యాసరచన,వకృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మల్లికార్జున బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

**మిల్టన్ గ్రామర్ హైస్కూల్‌లో :** పట్టణంలోని మిల్టన్ గ్రామర్ హైస్కూల్ నందు మాతృభాషా దినోత్సవం,జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా జరిగాయి. ఈ సందర్బంగా పాఠశాల కరస్పాండెంట్ రమేష్ బాబు మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు భాష గొప్పదని,మాతృభాష గొప్పదనాన్ని వివరిస్తూ మాతృభాషను నేర్చుకున్న ప్రతిఒక్కరు అనేక భాషలలో పట్టు సాధించగలరని తెలిపారు. అలాగే జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్న క్రీడాకారులందరికి శుభాకాంక్షలు తెలిపారు. నేటి పిల్లలు క్రీడలకు దూరం అవుతున్నారని విద్యార్థులు ఆటల పోటీలలో ఎక్కువగా పాల్గొనాలన్నారు.

ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యాభివృద్ధికి..కృషి చేస్తాం..!

**హోళగుంద,ఆగస్టు 29,ప్రభాతవార్త**

పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేస్తామని జడ్‌పిహెచ్ స్కూల్ విద్యాకమిటీ చైర్మన్ బోయ లక్ష్మి,వైస్ చైర్మన్ మహేష్,ఎంపిపి స్కూల్ చైర్మన్ మాల లక్ష్మికాంత్,వైస్ చైర్మన్ నాగవేణిలు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలోని జడ్‌పిహెచ్ఎస్(కన్నడ) పాఠశాలలో ఎంఈఓలు సత్యనారాయణ,జగనా ్నథంల సమక్షంలో హెచ్ఎం శివశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యాకమిటీ చైర్మన్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించారు. పోటాపోటీగా జరిగిన ఈ ఎన్నికల్లో జడ్‌పిహెచ్ఎస్(కన్నడ) స్కూల్ విద్యాకమిటీ చైర్మన్‌గా ఎల్లార్తి ప్రజాసేవకుడు మల్లికార్జున సతీమణి బోయ లక్ష్మి,వైస్ చైర్మన్‌గా మహేష్,ఎంపిపి స్కూల్(కన్నడ) చైర్మన్‌గా మాల లక్ష్మికాంత్,వైస్ చైర్మన్‌గా నాగవేణిలను ఎన్నుకున్నారు. ఎన్నికల సందర్బంగా హోళగుంద ఎస్ఐ బాలనరసింహులు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.చైర్మన్,వైస్ చైర్మన్లుగా ఎన్నికైన బోయ లక్ష్మి,మహేష్,మాల లక్ష్మికాంత్,నాగవేణిలు మాట్లాడుతూ ఆలూరు తెదేపా ఇంచార్జ వీరభద్రగౌడ్,యువ నాయకుడు గిరిమల్లేష్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో పాఠశాల విద్యాభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తామన్నారు. అలాగే పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత ప్రమాణాలు పాటించి విద్యార్థులకు మంచి ఆహారాన్ని అందిస్తామన్నారు. అనంతరం ఎన్నికైన చైర్మన్,వైస్ చైర్మన్లుగా ఎన్నికైన వారిని అధికారులు శాలువా,పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది శరణప్ప,సిఆర్‌పి లక్ష్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత రెడ్ల ఐక్యవేదిక ఆత్మీయ సమావేశానికి రావాలని ఎం.పి.కి ఆహ్వానం

**నంద్యాల,ఆగస్టు 29,ప్రభాతవార్త:** సెప్టెంబర్ 1వ తేదీన స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహ్మారెడ్డి, అపరదానకర్ణుడు బుడ్డ వెంగళరెడ్డి స్వస్థలమైన ఉయ్యాలవాడ గ్రామంలో జరిగే అఖిల భారత రెడ్ల ఐక్య వేదిక ఆత్మీయ సమావేశానికి హాజరు కావాలని నంద్యాల ఎం.పి. బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిలను రెడ్ల సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్మానించారు. ఈ కార్యక్రమంలో పట్నం సురేంధర్‌రెడ్డి, తమ్మినేని గోపాల్‌రెడ్డి,బైరెడ్డి అంజనారెడ్డి, సానంరెడ్డి సుహాసిని, బండి దామోదర్‌రెడ్డి, కంబాలచెను జితేంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు ధ్యాన్ చంద్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**నందికొట్కూరు,ఆగస్టు 29,ప్రభాతవార్త:** ప్రతి క్రీడాకారుడు హాకీ మాంత్రికుడు పద్మభూషణ్ మేనేజర్ ధ్యాన్ చంద్‌ను ఆదర్శంగా తీసుకొని రాణించాలని రాష్ట్ర జూడో అసోసియేషన్ చైర్మన్ బద్దుల శ్రీధర్ తెలిపారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర (కోట) పాఠశాల నందు ధ్యాన్ చంద్ జన్మదినోత్సవం పురసాక్కరించుకొని నేషనల్ స్పోర్ట్స్‌డే ను క్రీడా జ్యోతితో ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిధులుగా కౌన్సిలర్ జి.బాస్కర్‌రెడ్డి,జూడో అసోసియేషన్ అధ్యక్షులు బి.శ్రీధర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం క్రీడాజ్యోతిని వెలిగించి లాంచనంగా ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మూడు ఒలంపిక్స్ క్రీడల్లో భారతదేశం హాకీ నందు స్వర్ణ పతకం సాధించడానికి కారకుడు స్వర్గీయ ధ్యాన్ చంద్ అని గుర్తు చేశారు. ఇంత గుర్తింపు తెచ్చిన ధ్యాన్ చంద్‌కు భారత రత్న అవార్డు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సలీంబాషా, ఫిజికల్ డైరెక్టర్ పెరుమాళ్ళ శ్రీనాథ్, క్రాడా వికాస కేంద్రం డి.యస్.ఏ.జూడో కోచ్ శాంతరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

